నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం డిసెంబర్ 24, 2024 www.navatelangana.com



హెల్త్ సిటీ నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ మంత్రి హరీష్‌రావు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్‌లో ఏడాదిగా హెల్త్ సిటీ నిలిచిపోయిందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ నిర్మాణ పనులను సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్‌లో హెల్త్ సిటీని గొప్ప ఆలోచనతో కేసీఆర్ ఏర్పాటు చేసిండు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా నిర్మించాలని ఎప్పటికప్పుడు వారు, నేను సమీక్షించి 84 శాతం పనులు పూర్తి చేశాం కాని మిగతా 16శాతం పనులను కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయడం లేదు. దీన్ని పూర్తి చేస్తే కేసీఆర్ కి పేరు వస్తదని, ఏవో సాకులు పెట్టి, పనులు ఆపాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశమన్నారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఎంజీఎం సమస్యల గురించి పత్రికల్లో ప్రతిరోజూ వార్తలే. ఆ సమస్య లను పట్టించుకోరు, ఈ ఆస్పత్రిని పూర్తి చేయరు. ఇప్పటికైనా వరంగల్ హెల్త్ సిటీని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేదంటే బీఆర్ఎస్ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఆయన వెంట మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌లు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మొండిచేయి..

- రైతు భరోసాకు ఎగనామం పెట్టిన ప్రభుత్వం.
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-నల్లబెల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డప్పుడు నుండి రైతులకు మొండి చెయ్యే మిగిలిందని, ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రెండు విడతల రైతు భరోసాకు ఎగనామం పెట్టిన రేవంత్ అని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సుదర్శన్ రెడ్డి స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో రైతులు ఎంతో ఆశగా చూసినప్పటికీ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చెయ్యి చూపించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఎదురు చూడకుండానే కేసీఆర్ ప్రభుత్వం పంటలకు పెట్టుబడి సహాయం అందించిందని, కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం ఇప్పటికే రెండు విడతల రైతు భరోసాకు ఎగనామం పెట్టిందన్నారు. కమిటీ పేరు మీద ఐదుగురు మినిస్టర్లు నియోజకవర్గాలలో తిరుగుతూ రిపోర్టు తీసుకున్నప్పటికీ ఆరు నెలలు గడిచినా ఇంతవరకు రైతు భరోసా మీద విధివిధానాలు ఖరారు చేయలేదని విమర్శించారు. లేనిపోని సాకులు పెట్టి ఒక పంటకి రైతు భరోసా వేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే మాత్రం చెప్పులు, రాళ్ల వాళ్లపై పడతాయన్నారు. ఎకరానికి రూ.15 వేల చొప్పున ప్రతి ఎకరాకు రెండు పంటలకు రూ.30 వేల చొప్పున రైతు భరోసా ప్రతి రైతుకు రేవంత్ బాకీ ఉన్నాంన్నారు. గతంలో బీఆర్ఎస్ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ యాంత్రిక పథకాన్ని నేటి వ్యవసాయ శాఖా మంత్రి మరల తీసుకురావడం అనేది హర్షించదగ్గ విషయం. నర్సంపేట నియోజకవర్గంలో వ్యవసాయ యాంత్రీకరణ కోసం విడుదలైన రూ.75 కోట్లు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ చెట్టుపల్లి మురళీధర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, మాజీ ఎంపీపీ ఓడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా ఉపాధ్యక్షురాలు అన్నాదేవి



నవతెలంగాణ-నల్లబెల్లి

ఈనెల 28, 29, 30 తేదీలలో నల్లగొండలో జరిగే తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షురాలు అన్నాదేవి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షుడు కత్తి కుమారస్వామి అధ్యక్షతన టీఎస్ యూటీఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈమహాసభలకు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్డు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, తెలంగాణ విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, పాఠశాల విద్యా డైరెక్టర్ ఎవీ నరసింహారెడ్డి తదితర ప్రముఖులు హాజరవుతారన్నారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి సయ్యద్ అబ్దుల్ రవూఫ్ మాట్లాడుతూ కేజీబీవీ, ఎస్ఎస్ఎ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ మినిమం టైం స్కేల్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో మండల బాధ్యులు బుచ్చన్న, హేము, కొమురయ్య, వసీమ్ సుల్తానా, జ్యోతి, శోభారాణి, ఇతర ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

నర్సింగ్ కళాశాల విద్యార్థులకు వసతి కల్పించాలి



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట నర్సింగ్ కళాశాల విద్యార్థులకు అందుబాటులో వసతి కల్పించాలని ఎబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేసి నరేష్ మాట్లాడారు. నర్సంపేట మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేయాల్సిన నర్సింగ్ కళాశాలను గీసుకొండ మండలంలోని గంగదేవిపల్లిలోని ఓ ప్రయివేటు భవనంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. దీనివల్ల రోజు రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. వెంటనే నర్సంపేటలో కళాశాలకు అందుబాటులోనే వసతి ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో సిద్ధు, వినయ్, శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోల కేంద్ర సంఘం జిల్లా కోశాధికారిగా శంకర్ నాయక్ ఎన్నిక

నవతెలంగాణ - పర్వతగిరి



తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కేంద్ర సంఘం వరంగల్ జిల్లా కోశాధికారిగా పర్వతగిరి మండల అభివృద్ధి అధికారి మాలోతు శంకర్ నాయక్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరంగల్ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి జి.రాంరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని అందరు ఎంపీడీవోలు కలిసి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి జి.రాంరెడ్డి 2024-25 నుండి 25-26 మూడు సంవత్సరాల వరకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకమని అందరూ కష్టపడి పని చేసి జిల్లాను ఉన్నత స్థాయిలో నిలపాలని కోరారు. అనంతరం శంకర్ నాయక్ మాట్లాడారు. తన ఎన్నికకు సహకరించిన ఎన్నికల అధికారి రాంరెడ్డికి ప్రతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ కాంతులతో మెరుస్తున్న చర్చిలు..

- క్రిస్మస్ సంబురాలు షురూ..
- భక్తి పారవశ్యంలో క్రైస్తవులు
- స్టార్‌లతో వ్యాపార సంస్థల అలంకరణ
- నేడు ఫాతిమా కథిడ్రల్ చర్చిలో అర్ధరాత్రి పూజ





నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

క్రిస్టమస్ పర్వదినం వేడుకలలో భాగంగా వరంగల్ త్రినగరాలలోని చర్చిలు విద్యుత్ కాంతుల నడుమ దేదీప్యామానంగా మెరిసిపోతున్నాయి. వరంగల్, హన్మకొండ, కాజీపేట నగరాలతోపాటు డోర్నకల్‌లో క్రైస్తవులు పెద్ద ఎత్తున క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి సన్నద్ధమవుతున్నారు. చర్చిలను విద్యుత్ కాంతులతో అలంకరించడంతో నగరం ఆకర్షణీయంగా మారింది. బేకరీలలో కేక్‌ల వ్యాపారం నిమిత్తం యజమానులు స్టార్స్, క్రిస్‌మస్ ట్రీలను షాపుల ముందు ఏర్పాటు చేశారు. షాపింగ్ మాల్స్, హోటల్స్‌లోనూ క్రిష్టమస్‌ను గుర్తు చేసేలా స్టార్స్, విద్యుత్ అలంకరణలు, శాంటాక్లాజ్‌లను ఏర్పాటు చేయడం ఆకర్షణీయంగా మారింది. వరంగల్ త్రినగరాల్లో ఒకవైపు చర్చిలు, మరోవైపు వ్యాపార సంస్థలు క్రిస్మస్ పర్వదినాన్ని గుర్తు చేసేలా ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు నగరవాసులను అమితంగా ఆకర్షిస్తున్నాయి. కాజీపేట నగరంలో ఫాతిమానగర్‌లోని ఫాతిమా కథిడ్రల్ చర్చి, కాజీపేట సెయింట్ జోసెఫ్ చర్చి, సిఎస్ఐ చర్చి, ఎక్లేషియా మినిస్ట్రీస్, అల్ఫా ఒమెగా మినిస్ట్రీస్, కర్మెల్ బాప్టిస్టు చర్చి, క్రిష్టియన్ రివైవల్ సెంటర్, కరుణపురంలోని క్రీస్తు జ్యోతి ప్రార్థనా మందిరం, హన్మకొండ నగరంలో సెంటినరీ బాప్టిస్టు చర్చి, బొక్కలగడ్డ సిఎస్ఐ చర్చి, సెయింట్ మేరీస్ చర్చి, పెద్దమ్మగడ్డ బెత్లెహేం బాప్టిస్టు చర్చి, జెరుసలేం బాప్టిస్టు చర్చి, రూథర్‌ఫర్డ్ బాప్టిస్టు చర్చి, వరంగల్ నగరంలోని సెంటినరీ బాప్టిస్టు చర్చి, చింతల్ సిఎస్ఐ చర్చి, మన్నా చర్చి, దేశాయిపేటలోని సెంటినరీ బాప్టిస్టు చర్చి, సిఎస్ఐ చర్చి, కల్వరి బాప్టిస్టు చర్చిలు ఇప్పటికే విద్యుత్ కాంతుల నడుమ మెరుస్తున్నాయి. ఈనెల 15వ తేదీన బిషప్ డాక్టర్ ఉడుమల బాల, ఎక్లేషియా మినిస్ట్రీస్ బిషప్ డానియల్ కళ్యాణపు నాయకత్వంలో క్యాథలిక్, ప్రొటెస్టెంట్, స్వతంత్ర సంఘాలన్నీ సంయుక్తంగా ఫాతిమానగర్‌లోని పునీత ఆంతోని వారి కళా పుణ్యక్షేత్రంలో యునైటెడ్ మెగా క్రిస్మస్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

నేడు అర్ధరాత్రి పూజతో వేడుకలు షురూ..

కాజీపేట ఫాతిమానగర్ ఫాతిమా కథిడ్రల్ చర్చిలో మంగళవారం అర్ధరాత్రి 11 గంటల నుండి క్రిస్మస్ వేడుకలు ప్రారంభం కానున్నాయి. క్యాథలిక్ వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుమల బాల ప్రధాన అర్చకులుగా దివ్యబలిపూజను సమర్పించనున్నారు. ఈ అర్ధరాత్రి క్రిస్మస్ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొననున్నారు.

విద్యుత్ వెలుగుల్లో ఫాతిమా కథిడ్రల్ చర్చి..

ఫాతిమానగర్ ఫాతిమా కథిడ్రల్ చర్చిని వారం రోజుల ముందే విద్యుత్ కాంతులతో ప్రత్యేకంగా అలంకరించారు. ఫాతిమానగర్ మెయిన్ రోడ్డు నుండి బిషప్ హౌజ్ మీదుగా చర్చి వరకు సిరీస్ బల్బులతో పందిరి వేయడం నగరవాసులను అలరించింది. ఫాతిమా కథిడ్రల్ చర్చిపై ఏర్పాటు చేసిన సిరీస్ బల్బులు విభిన్న రంగులు, వివిధ రన్నింగ్ డిజైనింగ్‌తో చూపరులను ఇట్టే ఆకట్టుకుంది.

డోర్నకల్‌లో ఎపిఫనీ చర్చి..

చర్చ్ ఆఫ్ సౌతిండియా (సిఎస్ఐ) డయసీస్ కేంద్రమైన డోర్నకల్‌లో ఎపిఫనీ కథిడ్రల్ చర్చిని అందంగా విద్యుత్ కాంతులతో అలంకరించారు. సిఎస్ఐ డోర్నకల్ డయసీస్ బిషప్ కోడిరెక్క పద్మారావు ప్రత్యేక ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సిఎస్ఐ చర్చిలలో మెదక్ చర్చి తరువాత అత్యంత ప్రతిష్టాత్మకమైన చర్చిగా డోర్నకల్ ఎపిఫనీ కథిడ్రల్ చర్చి ప్రసిద్ధిగాంచింది.

డిసెంబర్ మొదటి వారం నుండే వేడుకలు..

క్రిష్టమస్ వేడుకలు డిసెంబర్ మొదటి వారం నుండే ప్రారంభమయ్యాయి. చర్చిలలో ఉమెన్ క్రిష్టమస్, యూత్ క్రిష్టమస్, చిల్డ్రన్ క్రిష్టమస్ వేడుకలను నిర్వహించి యేసుక్రీస్తు జనన శుభవార్తను చాటారు. యేసుక్రీస్తు పుట్టుక పరమరహస్యాన్ని వివరించారు.

15 రోజులుగా క్యారల్స్

క్రిష్టమస్ వేడుకలను నిర్వహించుకోవడానికి ముందుగా క్రిష్టమస్ క్యారల్స్‌ను నిర్వహించడం ఆనవాయితీ. క్రిష్టమస్ క్యారల్స్‌కు ఆహ్వానించడంలో భాగంగా క్రైస్తవులు ఇళ్లపై స్టార్స్, క్రిష్టమస్ ట్రీలను ఏర్పాటు చేసుకున్నారు. వివిధ చర్చిల పరిధిలో వుండే క్రైస్తవుల గృహాలను సందర్శిస్తూ పాటలు పాడుతూ నృత్యం చేస్తూ బైబిల్ పఠనం చేసి ప్రార్థనలు చేస్తూ నినాదాలతో ఉర్రూతలూగుతూ అందరినీ పండుగకు సన్నద్ధం చేశారు.

బేకరీలలో ఆఫర్స్

బేకరీలలో క్రిష్టమస్ కేక్‌ల గిరాకి తారాస్థాయిలో జరుగనుంది. దీంతో ఇప్పటికే బేకరీ యజమానులు షాపులను క్రిష్టమస్ స్టార్స్, క్రిష్టమస్ ట్రీ, శాంటాక్లాస్‌లను ఏర్పాటు చేసి వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. కేకుల వ్యాపారాన్ని పెంచుకోవడంలో భాగంగా వివిధ ఆఫర్‌లను ప్రకటించారు. 1 కిలో కేక్ కొనుగోలు చేస్తే లీటర్ స్ప్రైట్, థమ్సప్ వంటి శీతలపానీయాలను ఆఫర్‌గా ఇస్తున్నారు. దీంతో బేకరీలు కిక్కిరిసిపోయాయి.

క్రిస్మస్ అలంకరణాలతో వ్యాపార సంస్థలు

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని డిసెంబర్ మొదటి వారం నుండే నగరంలోని వ్యాపార సంస్థలు, షాపింగ్ మాల్స్‌లో ప్రత్యేక అలంకరణలతో వ్యాపారాన్ని పెంచుకునే ప్రయత్నం చేశారు. బట్టల దుకాణాలు, బేకరీలు, హోటల్స్‌లో క్రిష్టమస్ అలంకరణలు అలరిస్తున్నాయి. వివిధ మాల్స్‌లో స్టార్స్, క్రిష్టమస్ ట్రీలు, శాంటాక్లాస్‌లను ఏర్పాటు చేశారు. హన్మకొండ సౌతిండియా షాపింగ్ మాల్‌లో ఏర్పాటు చేసిన శాంటాక్లాస్ (క్రిష్టమస్ తాత) ప్రత్యేకంగా అలరిస్తుంది.

ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి..





- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి, డీఆర్‌వో విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమరాణి, జెడ్పీ సీఈవో రామ్‌రెడ్డిలు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 163 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలపై వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈప్రజావాణి కార్యక్రమానికి కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, వ్యవసాయ శాఖాధికారి అనురాధ, డీసీవో నీరజ, డీపీవో కల్పన ఐడీఎం రాజు, జిల్లా ఉపాధి శాఖ అధికారి ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా ప్రజా సమస్యలు పరిష్కరించాలి

వేగవంతంగా ప్రజా సమస్యలను పరిష్కారం చూపాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 78 దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, హెచ్‌వో రమేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్‌ఛార్జ్ సీపీ రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం..

- ఎమ్మెల్యే దొంతి సమక్షంలో పలువురు కాంగ్రెలో చేరిక

నవతెలంగాణ-నర్సంపేట



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 13వ వార్డుకు చెందిన పలువురు బీఆర్ఎస్‌కు చెందిన సీనియర్‌నాయకులు ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేండ్లు ప్రజలు బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తే ఒరగబెట్టిందేమి లేదన్నారు. ప్రజలు కాంగ్రెస్ పట్ల నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని ఆనమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మరబోయిన ప్రేమ్‌కృష్ణ, మాట్ల సతీష్, అనుముల అభినవ్, దేవరకొండ భిక్షపతి, అంకం లీల, ఉన్నంగి సౌమ్య, మార్త నీరజ, కవిత, విజయ, మాట్లూరి రజిత, ముదురుకోళ్ల రజితలు కాంగ్రెస్ చేరినట్లు ప్రకటించారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, కౌన్సిలర్ ఎలగంటి విజయ్ కుమార్, ములుకల వినోద సాంబయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మనపెల్లి సందీప్, ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, జన్ను మురళి, నాంపెల్లి సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వారికి బీఆర్ఎస్‌తో సంబంధం లేదు

కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రకటించిన వారితో బీఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ 13వ వార్డు అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గడిచిన ఏడాది కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యే తెచ్చిన నిధులు గుండు సున్న అన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంజూరు చేసిన నిధులతో పనులు చేస్తున్నారని తెలిపారు. మెడికల్ కాలేజి, జిల్లా ఆసుపత్రి, నర్సింగ్ కాలేజి, పాకల ఆడిటోరియం, ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్, ఇంటింటికి వంట గ్యాస్, అర్బన్ మిషన్ భగీరథ వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే నాటి సీఎం కేసీఆర్ ఆశీస్సులతో తీసుకొచ్చిన రూ.50 కోట్ల నిధులతో ఎమ్మెల్యే, ఆ పార్టీ నాయకులు కొబ్బరికాయ కొడుతూ గొప్పలు చెబుకుంటున్నారని ఎద్దేవాజేశారు. ఏడాదిగా ఎమ్మెల్యే తెచ్చిన నిధులేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. పైగా బీఆర్ఎస్‌కు సంబంధం లేని వారిని కాంగ్రెస్‌లో చేర్చుకొని ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

ఆర్థిక సంస్కరణలతో జాతి ఉన్నతికి పీవీ బాటలు

లక్నేపల్లిలో పీవీ 20వ వర్ధంతి

నవతెలంగాణ-నర్సంపేట



ఆర్థిక సంస్కరణలతో జాతి ఉన్నతికి మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు బాటలు వేశారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లక్నెపెల్లిలో పీవీ 20వ వర్ధంతిని నిర్వహించారు. పీవీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పీవీ రాజకీయాలల్లో ఎంత ఎదిగినా ఒదిగి ఉండేవారని, పాత్రికేయం, సాహిత్య పరిజ్ఞానంతో బహు భాషా కోవిధుడిగా తనదైనా ముద్రను వేసుకున్నారని కొనియాడారు. పీవీ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నామాల సత్యనారాయణ, కోమండ్ల గోపాల్ రెడ్డి, మోతె పద్మనాభ రెడ్డి, మోటూరి రవి, మాజీ సర్పంచ్ గొడిశాల రాంబాబు, ట్రస్టు నిర్వాహులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



జిల్లాలో మత్తు పదార్థాలు, మారకద్రవ్యాల నిరోధకాన్ని సమిష్టిగా కృషిచేసి యువత విద్యార్థుల భవి ష్యత్తును కాపాడాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారద పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ లో మత్తు పదార్థాల నియంత్రణపై డీసీపీ రవీందర్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలన్నారు. విద్యాసంస్థల సమీపంలో కిరాణా షాపుల వేదికగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాల అనుమా నస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ రవీందర్ కి సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో వరంగల్, నర్సంపేట ఆర్‌డీవోలు, సత్యాపాల్‌రెడ్డి, ఉమారాణి, డీసీపీ ఈస్ట్ జోన్ రవీందర్, ఏసీపీలు మామునూర్ తిరుపతి, సైదులు, కిరణ్ కుమార్, జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | డిసెంబర్ 24, 2024 | www.navatelangana.com

హమాలీ కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-నయీంనగర్

రాష్ట్రంలో పనిచేస్తు న్న అన్ని రకాల హమాలీ కార్మికులందరికి వర్తిచేలా వెల్ఫేర్ బోర్డును రాష్ట్ర ప్ర భుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ రాంనగర్ సుందరయ్యభవన్ లో హమాలీ యూనియన్ అధ్యక్షులు సంఘాల మొగిలి అధ్యక్షతన మహాసభ జరిగింది. ఈ మహాసభలో రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ప థకాలను హమాలీ కార్మికులందరికి వర్తింప చేయాలని ప్రభుత్వ గోదాముల్లో పనిచేస్తున్న హమాలీలకు కనీసవేతనం, గుర్తింపు కార్డులు, రెండు జతల యూనిఫాం, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, పెన్షన్‌సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాద బీమా, బీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వంతో సంబంధంవున్న మార్కెట్ యార్డ్, సివిల్ సప్లైస్, బేవరేజస్, ఎఫ్‌సీఐ, స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ వారిని 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ గోదాముల్లో కాంట్రాక్ట్ పద్ధతిని ఎత్తివేసి 50 కేజీలకు మించిన బరువులను నిషేదించాలని, హమాలీ కార్మికులందరికి ఇంది రమ్మ పథకంకింద డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు.

ప్రమాదంలో మృతిచెందిన వారికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, పని ప్రదేశాల్లో హమాలీల కోసం మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వీటి సాధన కోసం కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక .....

హనుమకొండ జిల్లా ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ జిల్లా అధ్యక్షులు సంగాల మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి, ఉపాధ్యక్షులు పుల్లా అశోక్, ఇనుగాల సుదర్శన్, జిల్లా సహాయ కార్యదర్శులుగా విజేందర్, లింగమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రౌడీ షీటర్లకు ఏసీపీ కౌన్సిలింగ్



నవతెలంగాణ-దామెర

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని పరకాల ఏసీపీ సీహెచ్.సతీష్‌బాబు అన్నారు. సోమవారం దామెర పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. రికార్డులు, స్టేషన్ పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సమాజంలో రౌడీషీటర్లు సత్ప్రవర్తనతోమెదిలి ప్రజల పోలీసుల మన్నలను పొందాలని ఆయన సూచించారు. ఎలాంటి కేసుల్లో వారు పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొంక అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'అబాకస్'లో వికాస్ హైస్కూల్ ప్రభంజనం



నవతెలంగాణ-దామెర

విశ్వం ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన జిల్లాస్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో వికాస్ హైస్కూల్ లాదెళ్ల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. దండు సహస్ర 9వ తరగతి వేదిక్ మ్యాథ్స్ మొదటి ఛాంపియన్, చల్లా సంజయ్ 5వ తరగతి సీనియర్ అబాకస్ లెవెల్ 1 విన్నర్, బొంగూరి ఆయాన్ 2వ తరగతి స్టార్ జూనియర్స్ అబాకస్ లెవెల్ మొదటి ఛాంపియన్‌గా విజయం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్బర్, అకాడమిక్ ఇంచార్జ్ మహమ్మద్ యాకూబ్ పాషా, శ్రీజ, అబాకస్ వేదిక్ మ్యాథ్స్ ఉపాధ్యాయురాలు జే.ప్రణయ, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బిషప్ హౌస్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఫాతిమానగర్ బిషప్ హౌస్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించిన క్యాథలిక్ వరంగల్ పీఠాధిపతి ఉడుముల బాల, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, ఫాతిమానగర్ బిషప్ హౌస్‌లో వరంగల్ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి క్యాథలిక్ వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుముల బాలనీ శాలువాతో సన్మానించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్యాథలిక్ వరంగల్ పీఠాధిపతి ఉడుముల బాలా కేక్ కట్ చేసి అందరికి తినిపించారు.వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలను చిన్న, పెద్ద బీద, ధనిక తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవాలని, క్రైస్తవులు ఎల్లప్పుడూ చల్లగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పీసీసి సభ్యులు ఈవీ.శ్రీనివాస్‌రావు, టీపీసీసీ ఎస్‌సి డిపార్టుమెంటు ప్రధాన కార్యదర్శి ఎంపి ఆనంద్, సీనియర్ కాంగ్రెస్ నా యకులు మొహమ్మద్ అంకుష్, షేక్ అమర్, రెడ్‌క్రాస్ సభ్యులు బిళ్ల రమణారెడ్డి, దయాసాగర్, గజపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ రమేష్‌పై కేసు నమోదు

నవతెలంగాణ-వేలేరు

తన కుటుంబ సభ్యురాలితో వివాహేతర సంబంధం కొనసాగించడమే కాకుండా తనను అసభ్యపదజాలంతో ధూషిస్తూ దాడికి యత్నించిన కమ్మరిపేట మాజీ సర్పంచ్ జోడుముందల రమేష్‌పై చర్యలు తీసుకోవాలని లావుడ్యా రాజ్యనాయక్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కమ్మరిపేటకు చెందిన మాజీ సర్పంచ్ రమేష్ తన కోడలితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని, ఆయనతో తనకు ప్రాణహానిఉందని రాజ్యనాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆయా శాఖల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజావాణిలో 175 దరఖాస్తులు కలెక్టర్‌కు అందజేశారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్లాత్‌బ్యాగులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవీ.గణేష్, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, సీపీఓ సత్యనారాయణరెడ్డి, ఇతర జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యంగ నిర్మాతను అవమానించిన కేంద్ర హోంమంత్రి

- మత విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్న బీజేపీ
- నేడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలుచేస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అవమానించారని ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, ఎంపీ కడియం కావ్యతో కలిసి నాయిని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో బీజేపీ మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నేడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ఆలయంలోనే డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. అంబేద్కర్ పేరు ప్రస్తావించడాన్ని కూడా మేము ఎంతో గౌరవంగా భావిస్తామని, కోట్లాది మంది దళితులు, అణగారినవర్గాల ప్రజల ఆత్మగౌరవాలకు ఆయన ప్రతీక అన్నారు. బీజేపీ అహంకారంతో వాస్తవముఖచిత్రానికి అద్దం పట్టేలా ఉన్న అమిత్ షా వ్యాఖ్యలకు అండగా ప్రధాని మాట్లాడటంఅంబేద్కర్ వ్యతిరేక వైఖరిని తేటతెల్లం చేసిందని పేర్కొన్నారు. చట్టాలు,న్యాయాలు అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఉన్నాయని బీసీలుగా చెప్పుకొనే మోదీ, అమిత్‌షా కూడా అంబేద్కర్ రాజ్యాంగం వల్లే పదవులు పొందారని గుర్తుచేశారు. దేశంలో బీజేపీ కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ విభజించి పాలించే విధానంతో ముందుకు సాగుతుందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం ఆదానిని నెత్తిన పెట్టుకుని అంబేద్కర్ నేలకేసి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో బీజేపీ రాజ్యాంగంపై సానుకూలంగా చర్చ కొనసాగించకుండా దానిని అడ్డుకుంటూ రాజ్యాంగాన్ని అవమానించార న్నారు. బీజేపీ స్వార్థపూరిత రాజకీయాలను ఎండగడతామన్నారు.

పార్లమెంట్ నిండు సభలో అంబేద్కర్‌ను అవమానించేలా అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొనే వరకు పోరాటం చేసాన్నారు. నేడు హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన అనంతరం జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీమాన్ తోట వెంకన్న, వీసం సురేందర్ రెడ్డి, వీరమల్ల రంజిత్‌రెడ్డి, మారుపాటి వంశిరెడ్డి, కట్ట రఘుపాల్‌రెడ్డి, రహిమున్నీసాబేగం, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి ఆర్థిక స్వాతంత్ర్యం తెచ్చిన మేధావి పీవీ : మంత్రి పొన్నం





నవతెలంగాణ-భీమదేవరపల్లి

దేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన మేధావి మాజీ ప్రధాని భారతరత్న దివంగత పీవీ నరసింహరావు అని బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని పీవీ స్వగ్రామం వంగరలో సోమవారం సాయంత్రం వర్థంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు నాయకులు పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వారసత్వ రాజకీయంగా కాకుండా తన సొంత మేధాశక్తితో రాజకీయాల్లో రాణించారన్నారు. ఆర్థికంగా ఈ దేశాన్ని బతికించింది పీవీయేనన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గురుకుల పాఠశాలలు ఏర్పాట్లు కోసం పీవీ చొరవ గొప్పదన్నారు. గురుకుల పాఠశాలలు సత్ఫలితాలు ఇవ్వడంతో దేశంలో నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయించారన్నారు.100 తరాలు గుర్తించుకునేలా పీవీ దేశానికి సేవచేశారని కొనియాడారు వంగరలో నవోదయ పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. పీవీ స్మారకార్థం వంగరలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ తీసుకుంటానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణిదేవి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా, పీవీ కుమారుడు ప్రభాకర్‌రావు, హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, పీవీ కుటుంబ సభ్యులు పీవీ మదన్‌మోహన్, సీతారామారావు,సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మొండయ్య, రమేష్ , వెంకటరెడ్డి అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నూతన మార్కెట్ విధానాన్ని ఉపసంహరించాలి

- రైతు సంఘాలతో తక్షణమే చర్చలు జరపాలి
- ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-సుబేదారి

కేంద్ర ప్రభుత్వ నూతన మార్కెట్ విధానాన్ని ఉపసంహరించాలి,

రైతు సంఘాలతో తక్షణమే చర్చలు జరపాలని, పంజాబ్ సరిహద్దులో రైతుల పోరాటంపై అణిచివేతను ఆపాలని ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చుక్కయ్య డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో చుక్కయ్య మాట్లాడుతూ గ్రేటర్ నోయిడాలో జైల్లోఉన్న రైతు నాయకులను విడుదల చేయాలన్నారు. రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక, ప్రజా సంఘాల తో మాట్లాడి ప్రకటనలు పోస్టర్ రిలీజ్ చేయాలన్నారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్రం సంయుక్త కిసాన్ మోర్చ పిలుపులో భాగంగా కలెక్టర్ బంగ్లా ఎదురుగా కీర్తి స్థూపం దగ్గర రైతులు, వ్యవసాయ మార్కెటింగ్ పై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పాలసీ పత్రం కాపీలను దగ్ధం చేసి నిరసనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా రైతు సం ఘం నాయకులు ఎస్ రెడ్డి హంసారెడ్డి, రాములు, ఎస్.రవి, ఎంఎస్.రావు, శివాజీ, జిల్లా రైతు సంఘాలు నాయకులు పాల్గొని ప్రసంగించారు.

డాక్టర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు దేశ ప్రతిష్టను భంగపరచడమే

- సీపీఐ(ఎం) పశ్చిమ మండల కమిటీ కార్యదర్శి వీ.వీరన్న



నవతెలంగాణ-నయీంనగర్

దేశ రాజ్యాంగాన్ని తయారు చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై దేశానికి హోం మంత్రిగా ఉన్న అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశ ప్రతిష్టను భంగపరచడమే అని సీపీఐ(ఎం) హనుమకొండ పశ్చిమ మండల కార్యదర్శి వాంకుడోత్ వీరన్న అన్నారు. అంబేద్కర్ సెంటర్‌లోసోమవారం సీపీఐ(ఎం) పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో వీరన్నమాట్లాడుతూ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చల్లో అమిత్ షా డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా ఉన్నాయని విమర్శించారు. ఆయన తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారని విమర్శించారు. మోడీకూడా అమిత్‌షాను సమర్థించడం తీవ్ర అన్యాయమని ఆరోపించారు. అమిత్‌షాకు కేంద్ర హోంశాఖ మంత్రిగా ఉండే హక్కులేదని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజీనామా చేసే వరకు హనుమకొండలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు, అమీషాపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు ఎల్.దీప, హనుమకొండ పశ్చిమ మండల కమిటీ నాయకులు వల్లెపు రాజు, బొంత కొమురెల్లి, కుక్కమూడి రవీందర్, ప్రజాసంఘాల నాయకులు రవీంద్రచారి, డి.రమేష్, లాలూ, సాంబయ్య, ప్రభాకర్, మహిళా నాయకులు ఎం.రమా, మానస, విజయ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష నిరసన దీక్షకు సంపూర్ణ మద్దతు

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-నక్కలగుట్ట

సమగ్ర శిక్ష ఉద్యోగులు ఏకశిలా పార్కు వద్ద చేస్తున్న ధర్నా శిబిరాన్ని సోమవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం కేవీపీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖలో అనుసంధానంగా ఉన్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ డిమాండ్ చేస్తుందని, గత ప్రభుత్వం ఉద్యమకాలం నాడు కూడా కాంట్రాక్ట్ ఉద్యోగులు మన తెలంగాణ బిడ్డలేనని 14ఏళ్ల ఉద్యమాన్ని నిర్మించింది. ఆ ఉద్యమం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ల ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నడిపి ఈ కాలంలో రెగ్యులర్ చేయకపోగా కనీసం నిత్యావసర సరుకులకు, రోజువారి ఖర్చులకు సరిపోయే వేతనం కూడా ఇవ్వలేదన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ దానిని అమలు చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ధర్నాలు చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నాడు టీపీసీసీ అధ్యక్షుడు హోదాలో హనుమకొండలోని ఏకశిలా పార్కు వద్దకు దీక్షా శిబిరానికి వచ్చి మిమ్మల్ని చాయ్ తాగుతున్నంత సేపట్లో రెగ్యులర్ చేయొచ్చని చెప్పాడు.

మా ప్రభుత్వం ఏర్పడితే మిమ్మల్ని పిలిచి సచివాలయంలో చాయ తాగుతూ రెగ్యులర్ చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు ఎదురుచూసిన స్పందించడం లేదని మండిపడ్డారు. వెంటనే వీరిని రెగ్యులరైజ్ చేయాలని, లేనిపక్షంలో వీరికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముడుసు నారాయణ, కాడబోయిన లింగయ్య, చందర్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్వే చేసిన ఉపాధ్యాయులకు సీసీఎల్‌లు ఇవ్వాలి



నవతెలంగాణ-సుబేదారి

కులగణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సీసీఎల్స్ మంజూరు చేయాలని టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డీఈవో డి.వాసంతి కి వినతిపత్రం అందజేశారు. నవంబర్ 6 నుంచి డిసెంబర్ మాసం వరకు జరిగిన కులగణన సర్వేలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సాధారణ సెలవుదినాల్లో సైతం సర్వేనిర్వహించారన్నారు. ఈ సందర్భంగా లీవ్‌రూల్స్ ప్రకారం ఆ సెలవు దినాలకు సంబంధిత ఉపాధ్యాయులకు సీసీఎల్స్ మంజూరు చేయాలని డీఈఓకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. గత వేసవి సెలవుల్లో జరిగిన లోకసభ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు ఉత్తర్వులు త్వరలో విడుదల చేయనున్నట్లు యూటీఎఫ్ నాయకులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, జిల్లా కోశాధికారి డి.కిరణ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు సీఎస్ఆర్ మల్లిక్, సీహెచ్.లింగారావు తదితరులు పాల్గొన్నారు.

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సుబేదారి

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక (టిజిఎన్‌పిడిసిఎల్ కంపెనీ) సోమవారం తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ టిజిఎన్‌పిడిసిఎల్ కంపెనీ 5వ మహాసభ హనుమకొండ పట్టణం జీడబ్ల్యూఎంసీ 49ం డివిజన్‌లోని డిప్లొమా అసోసియేషన్ బిల్డింగ్‌లో జరిగింది. ఈ మహాసభలో కొత్తకమిటీని ఎన్నుకున్నారు.ఎన్పీడీసీఎల్ కంపెనీ కొత్తబాడీ గౌరవాధ్యక్షులు జి.ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షులు జి.ఆంజనేయులు, కార్యదర్శి బొల్లే వెంకటరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ జి శ్రీనివాసరావు, కె.అనిల్, కె.శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వర్మ శివ,కష్ణ, లక్ష్మినారాయణ, గణేష్, జాయింట్ సెక్రటరీ ఎం.కుమారస్వామి, సురేంద్ర రెడ్డి, ట్రెజర్ ఎల్.శ్రీనివాస్, కమిటీ సభ్యులు కమలాకర్, జెకె శ్రీను, పూర్ణాచారి, కోటి, వెంకటేష్, రవి, చంద్రశేఖర్, లీలావతిలుగా ఎన్నికయ్యారు.

తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ టిజిఎన్‌పిడిసిఎల్ కంపెనీ మహాసభ కంపెనీ అధ్యక్షులు జి.ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు టిజిఎన్పిడిసిఎల్ కంపెనీ గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. ఈశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి జి.గోవర్ధన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నలువాల స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కంపెనీ కార్యదర్శి ఎం.ప్రసాద్ రెండేళ్ల నివేదికను ప్రవేశపెట్టారు. ఈ మహాసభకు టిజిఎన్పిడిసిఎల్ కంపెనీ యూనియన్ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్,వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలకు ప్రతినిధులు హాజరయ్యారు. ఈ మహాసభకు యూనియన్ కంపెనీఅధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేశారు. విద్యుత్ సవరణల బిల్లు 2022ను రద్దు చేయాలని, విద్యుత్‌సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ ఇవ్వాలని, 1999 సంవత్సరం తర్వాత నియమితులైన విద్యుత్ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆర్టిజన్ ఓ అండ్ ఎమ్ ఉద్యోగులపై పని ఒత్తిడిని తగ్గించాలన్నారు.

విద్యుత్ ఉద్యోగులందరికీ అన్ లిమిటెడ్ మెడికల్ క్రెడిట్ కార్డు ఇవ్వాలని, అన్ మ్యాన్ కార్మికులకు నేరుగా బ్యాంక్ అకౌంట్ ద్వారా వేతనాలు ఇవ్వాలి, రూ.1కోటి ఇన్సూరెన్స్ కల్పించాలని, ఖాళీలు, అన్‌యూస్డ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, బిల్ కలెక్టర్, పీసు రేటు కార్మికుల కనీస వేతనముతో పాటు ఈఎస్ఐ, ఈపీఎఫ్ కల్పించాలని ఈ మహాసభలో పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రాజు కంపెనీ ఓబి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్మెల్‌లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోని కార్మెల్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు సోమవారం జరిగాయి. క్రీస్తు జన్మవృత్తం నాటికను బాలలు ప్రదర్శించిన నాటికలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులుగా ఫాదర్ ఆరోగ్యం హాజరయ్యారు. ప్రిన్సిపాల్ సిస్టర్ లెస్సల్, సిస్టర్ వినీత, సిస్టర్ అర్చన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐడియల్ స్కూల్‌లో ఘనంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలు





నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

50 సంవత్సరాల ఐడియల్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు హనుమకొండ, ప్రకాష్‌రెడ్డిపేట్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు ఏఎస్‌పీ బి.సదానందం, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటర్ మానస రాంప్రసాద్, లయన్ చంద్రశేఖర్ ఆర్య హాజరుకాగా పూర్వవిద్యార్థులతో పాటు ప్రస్తుత విద్యార్థులు తల్లి దండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు. హనుమకొండ నగరంలోని ఐడియల్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు సిద్ధమైంది.విద్యారంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న ఐడియల్ స్కూల్ 50వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ సయ్యద్ ఇక్బాల్ మొహుద్దీన్, ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ సయ్యద్ షోజవుద్దీన్ ఫెరోజ్, ఐడియల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ సర్వరాజుద్దీన్ గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆనందింప చేసి కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశభవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి అందుకుభిన్నంగా ఐడియల్‌స్కూల్ ఉన్నత పాఠశాల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నేటి సమాజంలో యువత చెడుమార్గాలకు పోకుండా క్రమశిక్షణతో ఉండేందుకు పాఠశాలలో విద్యార్థులకు సైబర్‌నేరాల పట్ల, మత్తు పదార్థాల పట్ల దూరంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను శిక్షణ ఇవ్వాలని సూచించారు. దేశ భవిష్యత్తును విద్యార్థుల పైనే ఆధారపడి ఉందని అందుకు పాఠశాల యాజమాన్యం కృషి అభినందనీయమన్నారు.

ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడంతోపాటు అన్నిరంగాల్లో అర్హత సాధిస్తున్నారన్నారు. పాఠశాల యాజమాన్యం విద్యతోపాటు సామాజిక సేవలు కూడా నిర్వహిస్తూ, సమాజ అభివృద్ధికి సహాయపడుతుందని తెలిపారు.పాఠశాల యాజమాన్యాన్ని అభినందిస్తూ, ఇతర పాఠశాలలకు ఐడియల్ స్కూల్ మార్గదర్శకంగా ఉంటుం దని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా వివిధ అంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండలం నుండి సిఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు వివిధ విభాగాలలో 16 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు పిడి రాజయ్య తెలిపారు. ఈ నెల 7నుంచి 9వరకు గ్రామ స్థాయి, 10నుంచి 12వరకు మండల స్థాయి,16 నుండి 22వరకు జిల్లా స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, బాక్సింగ్,అథ్లెటిక్స్ పలు విభాగాల్లో సిఎం కప్ పోటీలు నిర్వహించగా మండలం నుండి సుమారు130మంది క్రీడాకారులు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పాల్గొని జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి మండలం నుండి16 మంది రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఉడుత రోహిత్, అప్పం విద్యాకర్, ఎండీ ఫైయాజ్, గాజనవేని హర్షిత్, గుడిమల్ల శివచరణ్, గుండు వైష్ణవి, దివ్య, శ్రీనిధి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రాష్ట్ర స్థాయి కి ఎంపికైన క్రీడాకారులను తహశీల్దార్ సునీత, ఎంపీడీఓ హుస్సేన్, చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ ఎండి రఫీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులందరిని అపార్‌లో నమోదు చేయాలి



నవతెలంగాణ-వాజేడు

విద్యార్థులందరినీ అపార్‌లో నమోదు చేయాలని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పూర్తి వివరాలను ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ అని పిలువబడే అపార్‌లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థి వివరాలు ఒకసారి అపార్‌లో నమోదు అయితే చదువుకు సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు మార్క్ షీట్లు గ్రేడ్లు డిగ్రీలు అపారులో నిలువ చేయబడతాయని, విద్యార్థి తనకు ఇచ్చిన 12అంకెల కోడ్‌తో ఎప్పుడైనా తన సమాచారాన్ని పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు, అపార్ నమోదు శిక్షకులు పోరిక రవికుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశ ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

దేశ ప్రజలకు అమిత్‌షా క్షమాపణలు చెప్పి, అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. సోమవారం కేంద్ర మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు పరిచి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగమేనని ఎమ్మెల్యే అన్నారు. మనుస్మృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే, అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతను ప్రతీ సారి హేళన చేస్తుందని ఎమ్మెల్యే మండిపడ్డారు. అమిత్‌షా వెంటనే వారి అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవాన్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పల రాజేందర్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, కౌన్సిలర్ ముంజాల రవీందర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురికాకుండా గెలుపొందేందుకు కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం గణపురం మండలం సీతారాంపూర్ గ్రామంలో వన్ వర్డ్ వన్ యూనియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ ఉమ్మడి జిల్లాస్థాయి సీతరాంపూర్ షటిల్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 టోర్నమెంట్ ముగింపు, బహుమతుల అందజేత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విన్నర్ టీంకు రూ.10వేలు, రన్నర్ టీంకు రూ.5వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని, క్రీడల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతమిస్తుందన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం వద్ధి చెందుతుందన్నారు.



విద్య, వైద్యంపై ప్రత్యేక చొరవ చూపాలి

విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
ప్లాస్టిక్ వాడకంపై ప్రజలలో అవగాహన కల్పించాలి
అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పని చేయాలి
రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



నవతెలంగాణ-ములుగు

జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి పథకం సకాలంలో లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ బలరాంనాయక్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, డీఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ), సంపత్‌రావు (స్థానిక సంస్థలు), గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రగతి పనుల లక్ష్యాలకు సంబంధించి, తదితర పథకాల పురోగతిపై కూలంకషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు విశ్వాసం కల్పించేలా చూడాలన్నారు. వైద్య శాఖలో పని చేస్తున్న వైద్య సిబ్బంది రోగులకు విశ్వాసం కల్పించేలా వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు విజ్ఞానంపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ఇటీవల లక్నవరంలో మూడో దీవిని ప్రారంభించామని వివరించారు. పర్యాటక ప్రాంతంగా అభివద్ధి చేయడంతో పాటు అడవులను రక్షించు కోవడమే ధ్యేయంగా ఆయా శాఖ అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం చేయడం వల్ల ప్రాణాలు పోతాయని, చెట్లను నాటడం వలన ప్రాణాలు నిలుస్తాయని ప్రతి ఒక్కరు చెట్లను కాపాడి పర్యావరణాన్ని రక్షించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న అన్ని శాఖల అధికారులు అంకిత భావంతో పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులు అంచనాలు తయారు చేసి సమర్పించిన పక్షంలో కేంద్రం నుండి నిధులు తేవడానికి సహకరిస్తానని, అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పని చేయడం అదృష్టంగా భావించాలన్నారు. జిల్లాలో ఎమ్మారై పరీక్ష కేంద్రం ఉన్నప్పటికీ ఏజెన్సీ మండలాలైన వాజేడు, వెంకటాపురం మండలాల్లో మరో ఎమ్మారై పరీక్షా కేంద్రాన్ని నెలకొల్పడానికి కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 90శాతం మంది పేదలు ఉన్నారని ఎమ్మారై పరీక్ష చేసుకోవాలంటే ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని, క్యాన్సర్ వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు.

క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి నెలా 5లక్షల రూపాయలు ఏజెన్సీ ప్రాంతాలకు అందిస్తున్నదని, అదే తరహాలో మన జిల్లాకు నిధులు తెప్పించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఉపాధి హామీ కింద వంద పని దినాలు పూర్తి చేసిన వారికి ఉన్నతి కింద శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించి జిల్లా లక్ష్యాన్ని సాధించడంపై అధికారులను అభినందించారు. భద్రాచలం ఎమ్మెల్యే నియోజకవర్గంలో పలు సమస్యలను దిశ కమిటీ చైర్మన్ దష్టికి తెచ్చారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులు గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు వివరించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని పలు శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి మంత్రి సీతక్క చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటున్నామని,గ్రామీణ ప్రాంతాల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పనుల పురోగతిలో అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ ప్రగతి పనులు వేగవంతం చేయాలన్నారు.సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ), సంపత్‌రావు (స్థానిక సంస్థలు), ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నలుగురు అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్



160కిలోల గంజాయి పట్టివేత -జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు సభ్యులు గల అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, వారి నుంచి 160కిలోల గంజాయి, మరియు షిఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. గంజాయి అక్రమ రవాణా గురించి నమ్మదగిన సమాచారం మేరకు ఘనపురం (ము) ఎస్సై అశోక్ తన సిబ్బందితో కలిసి రవి నగర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ములుగు వైపు నుంచి భూపాలపల్లి వైపు వెళ్తున్న స్విఫ్ట్ కారు ఆపి ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 75ప్యాకెట్లలో సుమారు 160కిలోల గంజాయి కనిపించగా, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించినట్టు తెలిపారు. ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ విశాఖపట్టణంలోని ద్వారకనగర్‌కు చెందిన తోట మాధవరావు, బీమ్ ప్రసాద్‌కారి, సోమరుటాక్రి, మక్కువ మోసెస్‌లు ముఠాగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం మండలం దారకొండ గ్రామానికి చెందిన బాబురావు వద్ద 160 కిలోల గంజాయి తక్కువ ధరకు కొనుగోలు చేసి భూపాలపల్లి పరిసర ప్రాంతాలలో అమ్మేందుకు స్విఫ్ట్ కారులో తీసుకొని వస్తుండగా గణపురం మండలం రవినగర్ వద్ద పట్టుబడినట్టు తెలిపారు. వారి నుంచి గంజాయి, గంజాయి తరలిస్తున్న స్విఫ్ట్ కారును స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చినట్టు ఎస్పీ తెలిపారు. గంజాయి అక్రమ రవాణా నిందితులను పట్టుకోవడంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన భూపాలపల్లి డి.ఎస్.పి. సంపత్‌రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, చిట్యాల సీఐ డి.మల్లేష్, సీసీఎస్ ఎస్ఐలు ఏం సాంబమూర్తి, జె. రమేష్, గణపురం ఎస్సై ఆర్ అశోక్, సిసిఎస్ సిబ్బంది గణపురం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

జాతీయ రహదారి బాధితులను ఆదుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-వాజేడు

జగన్నాథపురం నుంచి చెరుకూరు వరకు జాతీయ రహదారి విస్తరణలో ఇండ్లు, షాపులు కోల్పోతున్న పేదలను ప్రభుత్వం ఆదుకోని నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ డిమాండ్ చేశారు. ఆ పార్టీ వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సాంబశివ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ రహదారుల విస్తరణ పనుల్లో నిరుపేదలకు చెందిన షాపులు, ఇండ్లు కోల్పోతున్నారని, ముందస్తుగా అవగాహన కల్పించకపోగా వారికి జరుగుతున్న నష్టాన్ని అంచనా వేయకుండా రోడ్డు పనులు ప్రారంభించారని అన్నారు. అవగాహన కల్పించడంలో జాతీయ రహదారి అధికారులు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఏజెన్సీలో ప్రాంతాలలో జాతీయ రహదారులు చేపట్టే ముందే ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉదన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి జరిగేటప్పుడు పిసా గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలని, కానీ ప్రభుత్వాలు వాటిని పెడచెవిన పెడుతున్నాయని, ఏజెన్సీలో పిసా చట్టానికి సర్వధికారాలు ఉన్నాయని, ఏజెన్సీలో



ఆదివాసులు గిరిజనులు ఉన్నారనే సోయిలేకుండా ఉందని, ప్రభుత్వం ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరిగినప్పుడు ఆదివాసులు దళితులు అనేకమంది నష్టానికి గురవుతున్నారని, ఇకనైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, దేవయ్య,బచ్చల కృష్ణబాబు, బచ్చల సౌమ్య,కారం నాగేశ్వరరావు, పాయం కుమారి గోరారపు చంద్రశేఖర్, నరేష్, వెంకటేశ్వర్లు, తల్లడి ఉదయ, కురసం ప్రవీణ్, శాంత కుమారి, కారం రవీందర్, అశోక్ ప్రవీణ పాల్గొన్నారు.

వాటా కోసం భూములను లాక్కోవడం సరికాదు

మంత్రికి తెలియకుండా సిమెంట్ కంపెనీ ఎలా వస్తుంది
శ్రీనుబాబు ఎస్సీ,ఎస్టీ భూములతో దందా చేయడం తగదు
దళిత, గిరిజన భూములను తిరిగి అప్పగించాలి
బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ కేదారి గీత

నవతెలంగాణ-మహదేవపూర్

దక్కన్ సిమెంట్ కంపెనీలో వాటాల కోసం దళిత, గిరిజన భూములను లాక్కోవడం సమంజసం కాదని, మంత్రి శ్రీధర్‌బాబుకు తెలియకుండా పలిమేలకు సిమెంట్ ఫ్యాక్టరీ ఎలా వస్తుందని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ కేదారి గీత ప్రశ్నించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మంత్రి తమ్ముడు శ్రీనుబాబుకు దక్కన్ సిమెంట్ కంపెనీలో వాటాల కోసం దళిత, గిరిజన భూములను లాక్కోవడం ఎంతవరకు సమంజసమని ఆమె దుయ్యబట్టారు. శ్రీధర్‌బాబు మంత్రి అయితే తమ జీవితాల్లో మార్పు వస్తుందని ఆశించిన మారుమూల దళిత, గిరిజనుల భూములను లాక్కొని వారిని కూలీలుగా మార్చడమే మార్పా అని ఆమె ఎద్దేవా చేశారు. మంత్రికి నిజంగా దళిత, గిరిజనుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే తన అనుచరులతో దక్కన్ సిమెంట్ కంపెనీ పేరుమీద చేయించిన అక్రమ పట్టాలను రద్దు చేసి అందులో



తరతరాలుగా సాగు చేసుకుంటున్న నిజమైన అర్హులైన దళిత, గిరిజన రైతుల పేరిట మార్పు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇక మహదేవ్‌పూర్‌లో అగ్రనాయకునిగా చలామని అవుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐదు మండలాల కాంగ్రెస్‌కు పెద్దదిక్కు అని చెప్పించుకుంటున్న కోట రాజబాబుకు అస్సయిండ్ ల్యాండ్ ఏవిధంగా వచ్చిందో ప్రజలకు వివరించాలన్నారు. తాను బీసీ నాయకత్వాన్ని నమ్ముకుంటే బీసీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తనను నియోజకవర్గ స్థాయి నాయకురాలిని చేశాడని ఆమె తెలిపారు. అందుకు ఆమె పుట్ట మధుకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మహదేవ్ పూర్ మహిళా అధ్యక్షురాలు చిలుక సునీత, ఎలకేశ్వరం బీఆరెస్ మహిళా అధ్యక్షురాలు అనంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సామ చంద్రారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం బేషరతుగా ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సామ చంద్రారెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలంటూ సోమవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాహసిల్దార్ సృజన్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ మద్దతు ధర కోసం రైతాంగ అభివృద్ధి కోసం రైతులు చేస్తున్న ఉద్యమాలను కేంద్ర ప్రభుత్వం పాశవీకంగా అడ్డుకొని అణగదొక్కుతోందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలపై ఆందోళన చేస్తున్న రైతులపై ప్రభుత్వం పాశవిక దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తున్న రైతులని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారని వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు .ప్రభుత్వం రైతు సంఘాలతో చర్చలు జరిపి రైతన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకుంటే రైతు సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ ధర్నాకు సిఐటియు మండల కార్యదర్శి ముమ్మడి ఉపేంద్రచారి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు గుండు రామస్వామి మండల కమిటీ సభ్యులు కాప కోటేశ్వరరావు, గుండు లేనిన్, మేడెం కృష్ణ, వంక నాగేష్, గోపీచట్టి ఐలయ్య, నిమ్మల బిక్షం,



కడారి నాగరాజు, మంచోజు బ్రహ్మచారి, క్యాతం సూర్యనారాయణ, ఎస్డి అంజాద్, సామ మహేష్, పొదిల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ములుగు : కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అఖిల భారత సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించి మార్కెట్ పాలసీ పత్రాలు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు గుండెబోయిన చంద్రన్న, ఎండీ అమ్జద్‌పాషా, బానోత్ నర్సింహ, ఎండీ గఫూర్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ముత్యాల రాజు, మాతంగి శ్యామ్‌సుందర్, మర్రి స్వామి, సాంభూ నాయక్, విక్రం, సారయ్య, రవి, జె సుధాకర్, రాజు, రాజన్న, నాంపల్లి స్వామి, మాట్ల కొమురయ్య, రాజేందర్‌రెడ్డి, సంపత్, సాంబయ్య, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ, కుమ్మరి రాజు

నవతెలంగా-భూపాలపల్లి టౌన్

సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు కుమ్మరి రాజు, బొడ్డు స్మరణ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమ్మెకు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ్ కుమ్మరి రాజు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగులందరూ సమ్మె చేయడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ హాస్టల్స్‌లో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే రాష్ట్ర



ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి జిల్లా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి ప్రజలు అందచేసిన దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధత అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజల ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమని, ప్రతి శాఖలో ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కార



స్వభావంపై దరఖాస్తుదారునికి సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ మంగిలాల్, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్‌రావులతో కలిసి స్వీకరించారు.సోమవారం ప్రజావాణిలో మొత్తం 39 దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి



తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ ప్రత్యేక అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కబ్బాక శ్రావణ్

నవతెలంగాణ-మంగపేట

తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని తొండ్యాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన కబ్బాక శ్రావణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జాతీయ కన్వీనర్ రమణల లక్ష్మయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏటూరు నాగారం డివిజన్ కేంద్రంలోనీ గిరిజన భవన్‌లో సోమవారం జరిగిన ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ 9వ రాష్ట్ర మహాసభల్లో శ్రావణ్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణలో తనవంతు పాత్ర పోషిస్తూ నిర్విరామ కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర, జాతీయ నాయకత్వానికి శ్రవణ్ కృతజ్ఞతలు తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
మంగళవారం | డిసెంబర్ 24, 2024 | www.navatelangana.com

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గణిత దినోత్సవం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో సోమవారం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాసరావు రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మిలీనియం అధ్యక్షులు గాదె నర్సింహులు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కె శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు గణిత రంగోలి, క్విజ్ తదితర అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా రీజనల్ ఛైర్మన్ చందుపట్ల రవీందర్ రెడ్డి, పూర్వ రీజనల్ ఛైర్మన్ శ్రీరాం శ్రీనివాస్, జోన్ ఛైర్మన్ రంగరాజు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిత్య దైనందిన జీవితంలో గణితం చాలా ప్రాముఖ్యత పాత్ర కలిగి ఉండటమే కాకుండా ప్రజల అవసరాలకు ఉపయోగపడుతుందని, అందుకే ప్రతి సంవత్సరం డిసెంబర్ 22 నాడు గణిత పితామహుడు శ్రీనివాస రావు రామానుజం జయంతి సందర్భంగా గణిత దినోత్సవం జరుపుకొని ఆయనను గుర్తు చేసుకొని ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గణిత రంగోలి ద్వారా విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు ఆహుతులను ఆకర్షించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నర్సింహులు, రవీందర్, గణిత ఉపాధ్యాయిని ముదిగొండ రాణి, క్లబ్ కోశాధికారి బండ భిక్షపతి, పూర్వ అధ్యక్షులు కాముని శ్రీనివాస బాబు, భైరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుల బందం పాల్గొన్నారు.

గ్రంథాలయం పుస్తకాలు అందజేత



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని కూనూర్ ప్రభుత్వ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలుసోమవారం శ్రీరామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవం వేడుకలను పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కునూరు గ్రామస్తులు ముచ్చా భాస్కర్ రెడ్డి రూ.10వేల విలువైన గణిత రిఫరెన్స్ పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి అందించగా హెచ్ఎం, ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు గణితంలో పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు.

గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎం ఆర్ పి ధరలకంటే అదనంగా వినియోగదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న జనగామ మండలం పెంబర్తి గ్రామంలో ఉన్న అయ్యప్ప ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని జనగామ అసెంబ్లీ నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే యాసారపు కర్ణాకర్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. రవాణా చార్జి పేరుతో ఏజెన్సీ ప్రొప్రైటర్ బాల్దే సిద్ధి లింగం, అందులో పని చేస్తున్న ఊట్ల రవీందర్ రెడ్డిలు నిబంధనలకు విరుద్ధంగా వినియోగదారుల నుండి బస్సులు చేస్తున్నారని ఆ ఫిర్యాదులు పేర్కొన్నారు. తగు రీతిలో విచారణ చేసి గ్యాస్ ఏజెన్సీని రద్దు చేసి వినియోగదారులకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు.

జనగామ ఎస్‌హెచ్‌ఓగా ఐపిఎస్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ టౌన్ ఎస్ ఎచ్ ఓ గా ట్రైనింగ్ లో బాగంగా మునస్ భట్ సోమవారం ఛార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఏసీపీ పార్థ సారథి, ఎస్ హెచ్ ఓ దామోదర్ రెడ్డి పుష్పగుచం ఇచ్చి స్వాగతం పలికారు.

సమ్మె బాటలో ఉపాధ్యాయులు

పొలం బాటలో విద్యార్థులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదా 19300 మంది సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు (ఉపాధ్యాయులు)14 రోజుల నుండి సమ్మె బాట పట్టడంతో పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల చదువు అటకెక్కుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమకి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సర్వ శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ల ఎదుట నిరాహార దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. జనగామ మండలం చౌడారం గ్రామానికి చెందిన యాసారపు మహేందర్ స్థానిక భవిత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె బాట పట్టడంతో స్కూల్ లు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, మోడల్ స్కూల్ ల లో చదువుతున్న విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు. పాఠశాలలు మూసివేసిన కారణంగా బడికి వెళ్ళాల్సిన విద్యార్థులు ఇళ్ల దగ్గర ఉంటున్నారు. యాసారపు మహేందర్ గత 13 రోజుల నుండి ఇంటి వద్దనే ఉంటుండడంతో తన తాతతో కలిసి వరి నారు వేసేందుకు పొలం పనులకు వెళుతున్నాడు. పాఠశాలకు వెళ్లి చదువుకొని తన భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవలసిన విద్యార్థి పొలం బాట పట్టడం పట్ల పలువురు విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి పేద, బడుగు, బలహీన వర్గాల చెందిన విద్యార్థుల భవిష్యత్తును రక్షించాలని జనగామ అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర కాంటెస్టెంట్ అభ్యర్థి, విద్యార్థి తండ్రి యసారపు కరుణాకర్ డిమాండ్ చేస్తున్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర మహాసభ గోడపత్రిక విడుదల

నవతెలంగాణ-జఫర్‌గడ్

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం... ఉపాధ్యాయుల సంక్షేమం కోసం... విద్యార్థుల విద్యాభివద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కట్టుబడి పని చేస్తుందని టీఎస్ యూటీఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ అన్నారు. మండలం లోని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాలలో ఈరోజు సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 6వ మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు... ఈ సందర్భంగా జయప్రకాశ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అర్థ శతాబ్దం పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకుంటోందని,అలాగే తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోందన్నారు.రాష్ట్ర మహాసభలు నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28,29,30 తేదీలలో అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు జరగనున్నాయని తెలిపారు. మొదటి రోజు వేలాది మంది ఉపాధ్యాయులతో నల్గొండ పట్టణ పుర వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, రెండో రోజు ప్రతినిధుల సభ, వివిధ వక్తల ఆలోచనాత్మక ప్రసంగాలు ఉంటాయన్నారు..మూడో రోజు ప్రతినిధుల సభ చర్చలు అనంతరం 2024-2027 సంవత్సరాలకు గాను రాష్ట్ర కమిటీ ఎన్నికలు జరుగుతాయని వివరించారు. మహాసభ లకు ఉపాధ్యా యులు, విద్యాభిమానులు, ప్రభుత్వ విద్యారంగ శ్రేయోభిలాషులు, ప్రజా సం ఘాలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జయప్రకాశ్ పిలుపు నిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు భూక్యా వంశీకష్ణ, ఉపాధ్యాయులు జితేందర్, కవిత, వనజాత పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బచ్చన్నపేట

2024 డిసెంబర్ 27 28 తేదీలలో స్టేషన్‌ఘన్‌పూర్ లో సీపీఐ (ఎం) జనగామ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో ఆ యన మాట్లాడుతూ సీపీఐ(ఎం) జనగామ జిల్లా మూడవ మహా సభలను జయప్రదం చేయాలని కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీల్లో స్టేషన్ ఘన్‌పూర్‌లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) పార్టీ నాయకులు, సానుభూతిపరులు, ప్రజలు, కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు అన్నబోయిన రాజు, హమాలీ నాయకులు ఎర్ర కనకయ్య, సిద్ధిరాములు , చెప్యాల నరసింహులు, బండారి రాములు, తెలుగులో యాదగిరి, కొమురయ్య వెంకటయ్య, బాషా, సిద్ధులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**



నవతెలంగాణ-జనగామ

బిజెపి మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జనగామ పట్టణంలో ఐదో వార్డు ఏసీరెడ్డి కాలనీలో జనరల్ బాడీ సమావేశం సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించగా మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడారు. సిపిఎం ఆధ్వర్యంలో మహాసభల కరపత్రం పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ నెల 27. 28 తేదీలలో స్టేషన్‌ఘన్పూర్‌లో నిర్వహించే సిపిఎం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజల సంపాదన దోచిపెట్టి అదాని ఆస్తులను పెంచే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం పది ఏండ్లుగా పాలిస్తున్న అభివద్ధి మాట పక్కన పెట్టి అదాని సేవలో మునిగిపోతున్నారని విమర్శించారు. జెమిని ఎన్నికల వల్ల రాష్ట్రాల ఉనికిని కోల్పోతాయని. కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే జమిలి ఎన్నికలను తెరపైకి తెచ్చారన్నారు. బిజెపి మొదటి నుండి ఆర్ఎస్ఎస్ కనుసనల్లో హిందుత్వ భావజాలాన్ని ప్రజల్లో నింపేదానికోసం పథకం ప్రకారం పని చేస్తున్నారని అనేక సందర్భాలలో తేటతెల్లమైందన్నారు. ఇప్పుడు దేశానికి రాజ్యాంగం పనికిరాదని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంలోకి చెప్పించి అమలు చేయడానికి కుట్ర పన్నుతున్నారన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 27 28 తేదీలలో జరిగే మహాసభల్లో గత మూడు సంవత్సరాల కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్ మళ్లీ మూడేళ్ల కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు జనగామ జిల్లా అభివృద్ధి కావడం కోసం అనేక కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు మరియు తాగునీరు సాగునీరు, యువతకు ఇండస్ట్రియల్ ఉపాధికోసం సిపిఎం ఈ మహాసభలలో తీర్మానాలు చేయబోతుందని అన్నారు లిమొదటి రోజున జరిగే బహిరంగ సభకు సిపిఎంరాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శులకు సభ్యులు ఎండి అబ్బాస్, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ప్రజలు కవులు కళాకారులు మేధావులు పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారలి. ప్రజలు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి, పల్లెల లలిత, బూడిద ప్రశాంత్, బూడిది అంజమ్మ, పాము బిక్షపతి, మేడ ఆనందం, రమేష్ తాండ్ర, సునీత, స్వప్న, శాలిని, మల్లయ్య, కోటయ్య, స్వప్న, అరుణ, పసలాది హరీష్ బాబు, సారమ్మ, రోశయ్య పాల్గొన్నారు.

సంక్రాంతి వరకు కాలువల్లో నీరు : ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- **జనవరి 8 వరకు కాలువల మరమ్మతు పనులు పూర్తి**



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రబీ సీజన్‌లోనే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని చిట్టచివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని అందుకు అనుగుణంగా నీటి పారుదల శాఖ అధికారులు పని చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. సోమవారం కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, గ్రంథాలయ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, ఘనపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య రెడ్డి, జనగామ, ఘనపూర్ ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్ లతో కలిసి కడియం నియోజకవర్గానికి సంబంధించి దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు కింద భూసేకరణ ప్రక్రియ, సిల్ట్ తొలగింపు, యసంగికి పంట పొలాలకు నీరు అందించడం కోసం చేపట్టిన పనుల పురోగతిపై తహసీల్దార్లు, సీఈలు, ఏఈలు, డీఈలు, ఈఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ పరిధిలో ఉన్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు కింద గల భూసేకరణ ప్రక్రియ సత్వరమే పూర్తికావాలని, యాసంగిలో పంటలకు అన్ని రిజర్వాయర్ ల కింద ఉన్న చెరువుల్లో నీటిని నింపేందుకు తప్పనిసరిగా కషి చేయాలని, రెండో పంట వరకు రైతుల పొలాలకు నీరు అందించాలని, రిజర్వాయర్, చెరువుల్లో ఏర్పడిన గుర్రపు డెక్క, పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించాలని, అశ్వరావుపల్లి రైట్ మెయిన్ కెనాల్, ధర్మసాగర్, నవాబుపేట, ఉప్పుగల్లు, తదితర కెనాల్ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తిచేయాలని, నాలుగు పంపుల ద్వారా రిజర్వాయర్ లలో నీటిని నింపాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిని వథాగా పోనివ్వొద్దని, జనవరి 8 కల్లా నియోజకవర్గ పరిధిలోని పొలాలకు నీటిని అందించాలని, అధికారులు సివిల్ వర్క్ లపైనే కాకుండా మెయింటనెన్స్, నీటి నిర్వహణపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. అంతకుముందు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు కింద ఫేస్ - 3 లోని ప్యాకేజీ 6, 7, 8 పునరుద్ధరణ పనుల వారీగా క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ తహసీల్దార్ లు, సీఈలు, ఏఈలు, డీఈలు, ఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలను ప్రజలు వ్యతిరేకించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలని ఈ నెల 27,28 తేదీలలో స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల నాయకులు సోమసత్యం పిలుపునిచ్చారు. సోమవారం పాలకుర్తి మండలంలోని బొమ్మెర గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మహాసభల కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజల సంపాదన దోచిపెట్టి అదాని ఆస్తులను పెంచే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం పది ఏండ్లుగా పాలిస్తున్న అభివృద్ధి మాట పక్కన పెట్టిఅదాని సేవలో మునిగిపోతున్నారని విమర్శించారు. జమిలి ఎన్నికల వల్ల రాష్ట్రాల ఉనికిని కోల్పోతాయని కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే జమిలి ఎన్నికలను తెరపైకి తెచ్చారన్నారు. బీజేపీ మొదటి నుండి ఆర్ఎస్ఎస్ కనుసనల్లో హిందుత్వ భావజాలాన్ని ప్రజల్లో నింపేదానికోసం పథకం ప్రకారం పని చేస్తున్నారని అనేక సందర్భాల్లో తేటతెల్లమైందన్నారు. ఇప్పుడు దేశానికి రాజ్యాంగం పనికిరాదని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంలోకి చొప్పించి అమలు చేయడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈనెల 27, 28 తేదీలలో జరిగే మహాసభల్లో గత కార్యక్రమాలను



సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని. మొదటి రోజున జరిగే బహిరంగ సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని .ప్రజలు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు మాసంపల్లి నాగయ్య, ఏనుగ తల అంజయ్య పి.సోమయ్య, జి.సోమయ్య, ఎం.భద్రయ్య, వి.ఐలయ్య, బి .యాదగిరి, డి.బిక్షం, ఎస్.కొమురయ్య, జి.వెంకన్న, ఐలోని, యాదమ్మ, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్





నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్నతో కలిసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా (76) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కషి చేయాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ధరణిలో తన భూమి 4.20 ఎకరాలకు గాను 2.16 ఎకరాలుగా తక్కువగా నమోదు అయినందున మిగిలిన రెండు ఎకరాల తన భూమిని ధరణి పోర్టల్ లో సవరించవలసిందిగా దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన దండు సోమయ్య దరఖాస్తు చేసుకున్నారు. సంజయ్ నగర్ కు చెందిన ఉషా జాటవ్ ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోనందున తెల్ల రేషన్ కార్డు మంజూరు కోరుతూ దరఖాస్తు ఇచ్చారు. ప్రజాపాలన దరఖాస్తులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద దరఖాస్తు చేసుకోగా, తమ పేరు రాలేదని, పరిశీలించి తన న్యాయం చేయాలని జిల్లా కేంద్రంలోని రెండవ వార్డులో కిరాయికి నివాసం ఉంటున్న లకిశెట్టి సునీత అర్జీ ద్వారా కోరారు. బచ్చన్నపేట మండలం ఆలింపు గ్రామానికి చెందిన పాకాల నర్సయ్య, కనకయ్యలు, రెవెన్యూకు సంబంధించి తమ తాత పేరు మీద ఉన్న 1.30 గుంటల భూమి వారి పేరు మీదకు పట్టా చేయుట కొరకు వినతిపత్రం అందజేశారు. తన ఒక ఎకరం ఒక గుంట భూమికు సంబంధించిన యాజమాన్యపు హక్కు పత్రం కొత్తది జారీ చేయాలని కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన మచ్చ సునీత కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్నారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా అన్ని మాడ్యూల్స్ లను పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే మండలాల స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్‌డిఓ వసంత, డిఎఓ రామారావు నాయక్, డీఎం సీఎస్ హతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-జనగామ

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ముఖం చాటేసిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షా శిబిరానికి స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేరుకొని మద్దతుగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 15 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టుగా కూడా లేదన్నారు. ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్చిపోవడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. నేటికీ విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి లేరని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ప్రభుత్వ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు టిఆర్ఎస్ తమ వెంట ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో

సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు రమేష్, కార్యదర్శి బైరగోని దయాకర్ గౌడ్, కోషాధికారి రవీందర్ రెడ్డి, సంఘ నాయకులు శ్రీనివాస్ రాణి అన్నపూర్ణ సునీత సుకన్య రజిత నీరజ స్వప్న మహాలక్ష్మి హేమలత పుష్పలత హరిత యాదయ్య రామచందర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా వినోదం ప్రేక్షకుల కోసం రేవతి చట్టం తేవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం



నవతెలంగాణ-జనగామ

సినిమా, వినోధం, ప్రేక్షకుల కోసం తెలంగాణ ప్రభుత్వం రేవతి భద్రత చట్టం తేవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ అధ్యక్షతన నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ధర్మభిక్షం పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తులో రేవతికి జరిగిన విధంగా మరొకరి జరగకుండా ఉండేందుకు భద్రత చట్టాన్ని తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం ముందు చూపు లేకుండా సినిమా టికెట్లు పెంచేసి సామాన్య ప్రజల పైన భారం వేసింది అన్నారు. అదే విధంగా ఇష్టను సారంగ ప్రీమియర్ షో లకి అనుమతులు ఇస్తు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు అన్నారు.సినిమాలు తీసే వారికే హక్కులు ఉన్నాయా అని ప్రశ్నించారు. వాళ్ళే 90 శాతం సబ్బండా వర్గాల సంపద,ప్రజల శ్రమశక్తిని, రక్తాన్ని జుర్రుతున్నారని ఆరోపించారు. టికెట్స్ రేట్స్ పెంచి పచ్చి మోసం చేస్తున్నారన్నారు.వాళ్ళకి ప్రభుత్వం అనుకూలంగా ఉంటుంది అన్నారు. మరీ సినిమాలు చూసే ప్రేక్షకులకు, సినిమాలో పనీ చేసే వారికి హక్కులు ఏవి అని ప్రశ్నించారు. ఒకవేళ ప్రమాదంలో చనిపోతే ఇన్సూరెన్స్ నష్ట పరిహారం ఎవ్వరు చెల్లించాలన్నారు.ఈ సమస్య పరిస్కార మార్గాలు చుపాలంటే తెలంగాణా ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టం తేవాలి అన్నారు. సినిమా ప్రమాదంలో, చనిపోయిన వారికి భద్రత, భరోసా కల్పించి బాధ్యత పై చట్టం తేవాలి అన్నారు. ప్రజల భద్రత పై అసెంబ్లీలో చర్చ పెట్టకుండ బాధితులకు న్యాయం చేయకుండా విషయాన్ని దాటవేస్తున్నా రన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సినిమా వినోదం ప్రేక్షకుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దాసగాని సుమా , యాకాన్న రాథోడ్, ఆర్యా తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల విధ్యావనరుల కేంద్రంలో మెసింజర్ గా పని చేస్తున్న కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మర్రిపెల్లి యాకయ్య ఇటీవల మతి రోడ్డు ప్రమాదంలో మతి చెందిన సంఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే సోమవారం యాకయ్య దశదిన కర్మ సందర్భంగా ఆయన భార్య వాణి ,కూమారుడు,కూమార్తె లను మండల విద్యాధికారి గుంటపల్లి కళావతి ,ప్రభుత్వ ఉపాధ్యాయులు మధ్యాహ్న సమయంలో పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం సమిష్టి ఉపాధ్యాయుల సహకారంతో ఒక లక్ష ఇరవై రెండు వేయిల రెండు వందల రూపాయలను వారికి అందజేశారు.

లింగ వివక్ష వ్యతిరేక అవగాహన సదస్సు

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల సమాఖ్య సమావేశంలో నయి చేత్న 3.0 లింగ వివక్ష వ్యతిరేక అవగాహన కార్యక్రమం సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఎంపీడీఓ జలంధర్ రెడ్డి , ఎస్సై శ్రవణ్ కుమార్,



ఎంఈఓ విష్ణు మూర్తి హాజరై మాట్లాడారు, మహిళలు ఆడ ,మగ పిల్లలను సమానంగా చూడాలని, అమ్మాయి, అబ్బాయిలను ఒకే విధంగా వివక్ష లేకుండా చదివించాలని అన్ని రంగాల్లో అమ్మాయిలు కూడా ముందు ఉంటున్నారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శంకరయ్య , సీ.సీ.లు శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లేశం, శ్రీదర్, శోభ అధ్యక్షురాలు రమ్య అన్ని గ్రామ సంఘాల అధ్యక్షురాల్లు పాల్గొన్నారు.

పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-బయ్యారం:



మండల కేంద్రంలోని కేజీబీవీ, ఎస్సీ బాయ్స్ హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండలంలోని నామాలపాడులో ఉన్న ఈఎం ఆర్ఎస్‌లను సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహలలోని డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, క్లాస్ రూమ్స్, స్టడీ రూమ్స్, స్టోర్ రూమ్స్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైట్ మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన, భోజనం అందించాలని, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య, వైద్యం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో తాహసిల్దార్ బి.విజయ, ఎంపీడీవో విజయలక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎంతో నమ్మకంతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని డయాలసిస్ కేంద్రం, ఫార్మసీ, ఇన్ పేషంట్ల వార్డులు, సాధారణ వార్డులను తిరుగుతూ చికిత్స పొందుతున్న పేషెంట్లకు అందుతున్న వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్‌ను తనిఖీ చేశారు ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు, నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. ఆస్పత్రిలోని పెండింగ్‌లో ఉన్న విస్తరణ, అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. హాస్పటల్‌లో డాక్టర్స్, వైద్య సిబ్బంది, నిత్యం అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని సూచించారు. కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గఫార్, సిబ్బంది ఉన్నారు.

ఇండ్ల స్థలాల లబ్ధిదారులకు భూ పంపిణీ చేయాలి

- కలెక్టరు కార్యాలయం ముందు ధర్నా వినతి పత్రం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

గునిగంటి రాజన్న డిమాండ్

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని రామన్నగూడెం గ్రామంలోని పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల లబ్ధిదారులకు తక్షణమే భూ పంపిణీ చేసి ఇల్లు నిర్మింప చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గునిగంటి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్టు తెలిపారు. రామన్నగూడెం ఇండ్ల స్థలాల లబ్ధిదారులతో కలిసి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహి ంచారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నెల్లికుదురు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు నాయకులు బాబుగౌడ్, లబ్ధిదారులు నరసయ్య, మైస రాములు, బండి సోమయ్య, సైదమ్మ, జయమ్మ ప్రభాకర్, పద్మ వెంకటయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య కోరారు. సోమ వారం స్థానిక ఎమ్మార్వో కార్యా లయం వద్ద గత 18 రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలియజేస్తూ విశ్రాంత ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు తగిన న్యాయం చేయనట్లయితే భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమానికి మా వంతు సహాయంగా వారికి మద్దతు తెలియజేసి వారి వెంటే మేము సైతం అంటూ సమగ్ర శిక్ష ఉద్యోగుల్లో జోష్ నింపారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉద్యో గులు వెంకటయ్య, నాగేందర్, సోమయ్య, సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న, భాస్కర్‌రావు, నవీన్, ఉదయ్, కస్తూరిబాగాంధీ బాలిక విద్యాలయాల ప్రత్యేక అధికారులు ఇతర టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

కుంటలు చెరువులకు మరమ్మతులు చేపట్టాలి



నవతెలంగాణ- మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో వర్షాకాలంలో వచ్చిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ఎస్సారెస్పీ కాలువలు, చెరువులు, కుంటలు, తానంచర్ల, ఆయకట్టు మరమ్మతులను వెంటనే చేయించి ఎస్ఆర్ఎస్ జలాలతో నింపి యాసంగి పంటలకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నీరుకుర్తి శివారులో తెగిపోయిన ఎస్సారెస్పీ కాలువలను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం మధు మాట్లాడుతూ మరమ్మతులు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతులు అజ్మీర బద్రు వెంకన్న, నెహ్రూ, బోడియా తదితరులు పాల్గొన్నారు.

శానిటరి ఇన్స్‌పెక్టర్‌పై చర్యకు డిమాండ్

- మున్సిపల్ సమావేశంలో సిబ్బంది వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మహిళ కాంట్రాక్ట్ స్వీపర్ వర్కర్స్‌పై అనుచితంగా ప్రవర్తిస్తున్న శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ రాజేష్‌పై తక్షణమే చర్య తీసుకోవాలని సిబ్బంది, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్నలకు వినతి పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ సర్వసభ్య సమావేశం సందర్భంగా సోమవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, సీఐటీయూ పట్టణ నాయకులు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బంది దండు హేలేంద్ర, సుజాత, మంజుల, నిర్మల, ఆవుల వీరన్న అధికారులకు వివరించారు. సానిటరీ ఇన్స్‌పెక్టర్ రాజేష్ మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ దూషిస్తున్నాడని అతన్ని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. రాజేష్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ కాదని అతను కేవలం జూనియర్ అసిస్టెంట్ అయి ఉండి ఇన్‌ఛార్జ్‌గా పని చేస్తున్నాడని తెలిపారు. అతని ప్రవర్తన పట్ల గతంలోని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఎలాంటి చర్యలు లేకపోవడంతో అతను మరింత వేధింపులను పెంచాడని వారు తెలిపారు. తక్షణమే అతనిని ఆఫీస్ పనికి కేటాయించి తమకు న్యాయం చేయాలని మున్సిపల్ సిబ్బంది కోరారు.

28న జరిగే సభను జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

ఆశా బస్సు జాతా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- మహబూబాబాద్

ఆశా యూనియన్ రాష్ట్ర బస్ జాతాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. సీఐటీయూ ఆఫీసులో సోమవారం ఆశా నాయకురాళ్ళతో కలిసి సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ బస్సు జాతా పోస్టర్‌లను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశాలకు రూ.18వేల ఫిక్స్ డ్ వేతనం, పని భద్రత హామీలను అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి రాష్ట్ర వ్యాప్త బస్సు జాతా ప్రారంభమైందని తెలిపారు. జిల్లా కేంద్రానికి బస్సు జాత ఈనెల 28న వస్తుందని ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే సభలో ఆశా వర్కర్లంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి వడ్లకొండ ఉపేంద్ర, నిర్మల, హసీనా, గీత, కరుణ, సంధ్య, స్వరూప, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల వద్ద నుండి దరఖాస్తుల స్వీకరించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణి కార్యక్ర మంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సోమవారం ప్రజావాణిలో వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా 117 దరఖాస్తులు వచ్చాయ ని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీసీవో వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో పురుషోత్తం, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డీఈవో రవీందర్‌రెడ్డి, డీవీహెచ్‌వో డాక్టర్ కిరణ్ కుమార్, ఎడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, డీపీవో హరిప్రసాద్, డీడీ గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ సైదానాయక్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, అన్ని విభాగాల అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డీఐపీసీ) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోని షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) 31 మందికి రూ.95,61,860/- లక్షలు ,షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సీ) 05, మందికి రూపాయలు రూ15,89,506/ లక్షలు, మొత్తం రూ.1,11,51,366లు నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 36 మంది ఎస్సీ,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ ఋణాల ప్రతిపాదనలు పంపామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పీఎం విశ్వకర్మ, టీ ప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారా జిల్లాలోని యువతీ,యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు.

ఈసమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఎ.సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ సైదా నాయక్, ఎస్సీ ఈడి శ్రీనివాస్, ఎటీవో సత్యనారాయణ, ఆర్‌టీవో సాయిచరణ్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, అధికారులు, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగిద్దాం..

- గూడూరులో దొడ్డి కొమరయ్య విగ్రహం ప్రారంభోత్సవం
- ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య, ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-గూడూరు



దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆశయ సాధనకు కృషి చేద్దామని ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌లు అన్నారు. సోమవారం గూడూరు మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కురుమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఐలయ్య, ఎమ్మెల్యే మురళీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ఆదర్శనీయమన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణలో పదేళ్ల నియంతృత్వ, నిరంకుశ, గడీల పాలనను కాంగ్రెస్ పార్టీ బద్దలు కొట్టి ప్రజా సంక్షేమానికి పాటుపడుతోందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో దొడ్డి కొమురయ్య పుట్టడం మనకు గర్వకారణమన్నారు. వరంగల్ జిల్లాలో త్వరలో ప్రారంభం కానున్న విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు నామకరణం చేసేందుకు కృషి చేస్తామన్నారు. పోరాటం, తిరుగుబాటు మన ఓరుగల్లు మట్టిలో ఉందని నిరూపించిన ఘనత దొడ్డి కొమురయ్యకు దక్కుతుందన్నారు .దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మహబూబాబాద్ గొల్ల, కురుమ సంఘం నేతలను ఎమ్మెల్యే అభినందించారు. మండలంలోని గొల్లగూడెం ప్రాంతానికి చెందిన దయ్యాల భాగ్య క్రీడాకారుని విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి ప్రభుత్వం నుండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులుమండల ఉపేందర్ కురుమ, చీర అశోక్ కురుమ, ప్రొఫెసర్ కంచ ఐలయ్య, ప్రజా గాయకురాలు విమలక్క, కురుమ సంఘం బాధ్యులు చిట్టే వెంకన్న, ఆర్య వీరన్న అధిక సంఖ్యలో కురుమలు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు..

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లులేని ప్రతీ పేదవాడికి ఇల్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇంటి నమూనాను మండల కేంద్రానికి వచ్చే వివిధ గ్రామాల ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు బిజ్జా వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ విజయ, సొసైటీ డైరెక్టర్‌లు తీరుమల ప్రభాకర్‌రెడ్డి, వేల్పుల శ్రీను, చేరుకుపల్లి నాగమణి, జిల్లా నాయకులు బానోతు రామునాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా రవినాయక్, మహిళా మండల అధ్యక్షులు తగిర నిర్మలరెడ్డి, నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, తమ్మిశెట్టి వెంకటపతి, బోడ రమేష్, షేక్.బాబా, బానోతు సుధాకర్‌నాయక్, తేజావత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



కట్టుగూడెంను జీపీగా గుర్తించాలని ఎమ్మెల్యేకు వినతి



మండలంలోని కట్టుగూడెం గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలని కోరుతూ సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. బయ్యారం గ్రామ పంచాయతీలోని కట్టుగూడెం గ్రామం సుమారు 6 కిలో మీటర్ల దూరంలో ఉన్నందున కట్టుగూడెంను ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలని, అర కిలో మీటర్ దూరంలో ఉన్న ఇర్సులాపురం గ్రామ పంచాయతీలోనైనా కలపాలని, లేనిఎడల కిలోమీటర్ దూరంలో ఉన్న చర్లపల్లి గ్రామ పంచాయతీలో నైనా కలపాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల తప్పుదోవ వల్ల ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న కట్టుగూడెం గ్రామాన్ని బయ్యారం గ్రామపంచాయతీలో కలిపి అక్కడున్న ప్రజలకు అన్యాయం చేశారని, ఏదైనా ప్రభుత్వ ఫలాలు గాని, ప్రభుత్వ పథకాల కోసం గ్రామ పంచాయతీకి వెళ్లాలంటే రెండు గ్రామ పంచాయతీలు దాటి బయ్యారం గ్రామ పంచాయతీకి రావలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయండి



నవతెలంగాణ -కురవి /డోర్నకల్

ఈ నెల 26, 27 తేదీలలో కురవి మండల కేంద్రంలో జరగబోయే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ డోర్నకల్ మండల కన్వీనర్ షేఖ్ మౌలానా పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డోర్నకల్ మండల కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో గొల్లచర్ల గ్రామంలో సమావేశాల పోస్టర్లను ఆవిష్కరించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నిరంతరం విద్యార్థుల సమస్యల గురించి అలుపెరుగని పోరాటాలు, విజయాలు సాధిస్తూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ అవతరించిందని వారు పేర్కొన్నారు.. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు.. ఈకార్యక్రమంలో డోర్నకల్ మండల నాయకులు బొంపెల్లి బన్నీ గూడూరు సాయి, చందు, విజయ్, సమీర్, నాగేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్:

ఈనెల 26, 27 తేదీలలో కురవి మండల కేంద్రంలో జరగబోయే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులు గుండ్ల రాకేష్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో సోమవారం సమావేశాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పట్టణ నాయకులు మండల నాయకులు ప్రవీణ్, సాయి, లక్ష్మణ్ విజయ్,సమీర్, సురేష తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

- సీపీఐ(ఎం) అధ్వర్యంలో వినూత్న నిరసన

నవతెలంగాణ-గార్ల:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతి లు డిమాండ్ చేశారు. రాజ్యసభ సాక్షి గా అంబేద్కర్‌పై వ్యంగ్యంగా మాట్లాడిన బిజెపి జాతీయ నాయకులు అమిత్ షా పై చర్యలు తీసుకోవాలని కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సీపీఐ(ఎం) అధ్వర్యంలో సోమవారం స్థానిక నెహ్రూ సెంటర్ లో కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న రీతిలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతనే అవమానించేలా వ్యాఖ్యలు చేయడం బిజెపి అనుసరిస్తున్న మనువాద విధానానికి నిదర్శనమన్నారు. వెంటనే అమిత్‌షా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని, ప్రధాని మోడీ కేంద్ర మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, అంబటి వీరాస్వామి, చింత ఎల్లయ్య భాగం లోకేశ్వరావు, కె.రామకృష్ణ, ఎస్‌కే.మౌలానా, జి.శ్రీను, ఎ.రామకృష్ణ, జి.వీరభద్రం, సింగం వెంకటేశ్వర్లు, మల్లయ్య, వి.కొండయ్య, సర్వర్, పూర్ణ, ఎస్.నాగరాజు, కె.బాల, డి.రాంబాబు, గిరి, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ఏజెన్సీ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలి

డీఈవోకు వినతి

నవతెలంగాణ-కొత్తగూడ



టీఎస్‌టీడబ్ల్యూటీయూ జిల్లా అధ్యక్షులు వాసం వీరస్వామి, జిల్లా కమిటీ మెంబర్ తుర్స శ్రీలతలు డీఈఓ అంద్రు రవీందర్‌రెడ్డి సోమ వారం మర్యాదపూర్వకంగా కలిసి విద్యారంగ సమస్యలను వివరించారు. ఏజెన్సీ మండ లాలైన కొత్తగూడ, గంగారం పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఫలితంగా ఏజెన్సీ విద్యను మెరుగుపరచాలని కోరారు.

యూటీఎఫ్ మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల:



ఈనెల 28, 29, 30 తేదీలలో నల్గొండ పట్టణం లో జరిగే తెలంగాణ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్య, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్షులు మాచర్ల కుమార్ కోరారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం యూటీఎఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహసభల గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్య పరిరక్షణకు నల్గొండలో జరిగే యూటీఎఫ్ రాష్ట్ర మహసభల సందర్భంగా 28న ఉదయం 930 గంటలకు జరిగే ఉపాధ్యాయుల మహ ప్రదర్శనలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎండీ.అబ్దుల్ ఖాదిర్, టీఎస్.స్వామి, ఎం.మంగయ్య ఎం.రజిని, టి.మంజుల, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ పట్టణంలో గోడ పత్రిక ఆవిష్కరణ

పోరాటాల గడ్డ నల్గొండలో జరిగే టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని టీఎస్ యూటిఎఫ్ డోర్నకల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, శివ ప్రసాద్ లు పిలుపు నిచ్చారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మహాసభల పోస్టర్ లను ప్రధానోపాధ్యాయులు బండి నరసింహారావు, సీనియర్ ఉపాధ్యాయులు అప్పిరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, యూటీఎఫ్ జిల్లా, మండల నాయకులు శంకర్, రాములు, శ్రీను, సాహెబ్, అలీ, గ్రేసమ్మ, అమీనా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-బయ్యారం



దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు జి.బాలు నా యక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్ లో ఆ సంఘం సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన ఈప్రభుత్వం సంవత్సరం అయినా ఒక్కటి పరిష్కరించ లేదనిన్నారు. అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, జీవో 317తో నష్టపోయిన వారందరికీ సూపర్ న్యూమరరి పోస్టులు కల్పించి, వారిని సొంత జిల్లాలకు బదిలీ చేయాలని గత ప్రభుత్వం అవలంభించిన విధానాన్నే ఈ ప్రభుత్వం పాటించడం శోచనియమన్నారు. ఈసమావేశం అనంతరం టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు నల్గొండ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఆరవ విద్యా వైజ్ఞానిక మహా సభలు ఈ నెల 28, 29, 30 తేదీలలో జరుగుతాయని, అట్టి మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మహాసభల గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.బద్రు నాయక్, భాస్కర్, బి.సునీల్, తులసి దాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ నగర్‌లో సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే..

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం విలేజ్‌లోని ఎన్టీఆర్ నగర్‌లో సీపీఐ(ఎం) పార్టీ శాఖ కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో సీపీఐ (ఎం)పార్టీ ఇంటింటి సర్వే సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని రావు, కేసముద్రం మండలం సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్నలు మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి అర్హులైన వారందరికీ పింఛన్లు ఇవ్వాలని, మహిళలకు నెలకు రూ.2500లు మంజూరు చేయాలని, ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అల్లుగొండ సావిత్ర, సోమారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని బస్టాండ్ ఆవరణ మధ్యలో ఏర్పాటు కొరకు సోమవారం జిల్లా కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్‌కు జిల్లా కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చామని దానికి సానుకూలంగా కలెక్టర్ స్పందించారని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మహంకాళి సలీం, కోశాధికారి గోపందాస్ కృష్ణలు తెలిపారు.



హమాలీ కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-నయీంనగర్

రాష్ట్రంలో పనిచేస్తు న్న అన్ని రకాల హమాలీ కార్మికులందరికి వర్తించేలా వెల్ఫేర్ బోర్డును రాష్ట్ర ప్ర భుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ రాంనగర్ సుందరయ్యభవన్ లో హమాలీ యూనియన్ అధ్యక్షులు సంఘాల మొగిలి అధ్యక్షతన మహాసభ జరిగింది. ఈ మహాసభలో రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ప థకాలను హామాలీ కార్మికులందరికి వర్తింప చేయాలని ప్రభుత్వ గోదాముల్లో పనిచేస్తున్న హమాలీలకు కనీసవేతనం, గుర్తింపు కార్డులు, రెండు జతల యూనిఫాం, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, పెన్షన్‌సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాద బీమా, బీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వంతో సంబంధంవున్న మార్కెట్ యార్డ్, సివిల్ సప్లైస్, బేవరేజెస్, ఎఫ్‌సీఐ, స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ వారిని 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ గోదాముల్లో కాంట్రాక్ట్ పద్ధతిని ఎత్తివేసి 50 కేజీలకు మించిన బరువులను నిషేదించాలని, హమాలీ కార్మికులందరికి ఇంది రమ్మ పథకంకింద డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు.

ప్రమాదంలో మృతిచెందిన వారికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, పని ప్రదేశాల్లో హమాలీల కోసం మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వీటి సాధన కోసం కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక .....

హనుమకొండ జిల్లా ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ జిల్లా అధ్యక్షులు సంగాల మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి, ఉపాధ్యక్షులు పుల్లా అశోక్, ఇనుగాల సుదర్శన్, జిల్లా సహాయ కార్యదర్శులుగా విజేందర్, లింగమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రౌడీ షీటర్లకు ఏసీపీ కౌన్సిలింగ్



నవతెలంగాణ-దామెర

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని పరకాల ఏసీపీ సీహెచ్.సతీష్‌బాబు అన్నారు. సోమవారం దామెర పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు. రికార్డులు, స్టేషన్ పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సమాజంలో రౌడీషీటర్లు సత్ప్రవర్తనతోమెదిలి ప్రజల పోలీసుల మన్నలను పొందాలని ఆయన సూచించారు. ఎలాంటి కేసుల్లో వారు పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొంక అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'అబాకస్'లో వికాస్ హైస్కూల్ ప్రభంజనం



నవతెలంగాణ-దామెర

విశ్వం ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన జిల్లాస్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో వికాస్ హైస్కూల్ లాడెళ్ల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. దండు సహస్ర 9వ తరగతి వేదిక్ మ్యాథ్స్ మొదటి ఛాంపియన్, చల్లా సంజయ్ 5వ తరగతి సీనియర్ అబాకస్ లెవెల్ 1 విన్నర్, బొంగూరి ఆయాన్ 2వ తరగతి స్టార్ జూనియర్స్ అబాకస్ లెవెల్ మొదటి ఛాంపియన్‌గా విజయం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్బర్, అకాడమిక్ ఇంచార్జ్ మహమ్మద్ యాకూబ్ పాషా, శ్రీజ, అబాకస్ వేదిక్ మ్యాథ్స్ ఉపాధ్యాయురాలు జే.ప్రణయ, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బిషప్ హౌస్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఫాతిమానగర్ బిషప్ హౌస్ లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించిన క్యాథలిక్ వరంగల్ పీఠాధిపతి ఉడుముల బాల, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు , హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, ఫాతిమానగర్ బిషప్ హౌస్‌లో వరంగల్ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి క్యాథలిక్ వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుముల బాలనీ శాలువాతో సన్మానించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్యాథలిక్ వరంగల్ పీఠాధిపతి ఉడుముల బాలా కేక్ కట్ చేసి అందరికి తినిపించారు.వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలను చిన్న, పెద్ద బీద, ధనిక తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవాలని, క్రైస్తవులు ఎల్లప్పుడూ చల్లగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పీసీసి సభ్యులు ఈవీ.శ్రీనివాస్‌రావు, టీపీసీసీ ఎస్‌సి డిపార్టుమెంటు ప్రధాన కార్యదర్శి ఎంపి ఆనంద్, సీనియర్ కాంగ్రెస్ నా యకులు మొహమ్మద్ అంకుష్, షేక్ అమర్, రెడ్‌క్రాస్ సభ్యులు బిళ్ల రమణారెడ్డి, దయాసాగర్, గజపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ రమేష్‌పై కేసు నమోదు

నవతెలంగాణ-వేలేరు

తన కుటుంబ సభ్యురాలితో వివాహేతర సంబంధం కొనసాగించడమే కాకుండా తనను అసభ్యపదజాలంతో దూషిస్తూ దాడికి యత్నించిన కమ్మరిపేట మాజీ సర్పంచ్ జోడుముందల రమేష్‌పై చర్యలు తీసుకోవాలని లావుడ్యా రాజ్యానాయక్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కమ్మరిపేటకు చెందిన మాజీ సర్పంచ్ రమేష్ తన కోడలితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని, ఆయనతో తనకు ప్రాణహానిఉందని రాజ్యానాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆయా శాఖల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజావాణిలో 175 దరఖాస్తులు కలెక్టర్‌కు అందజేశారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్లాత్‌బ్యాగులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవీ.గణేష్, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, సీపీఓ సత్యనారాయణరెడ్డి, ఇతర జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతను అవమానించిన కేంద్ర హోంమంత్రి

- మత విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్న బీజేపీ
- నేడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలుచేస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అవమానించారని ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, ఎంపీ కడియం కావ్యతో కలిసి నాయిని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో బీజేపీ మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నేడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ఆలయంలోనే డాక్టర్ బీఆర్.అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. అంబేద్కర్ పేరు ప్రస్తావించడాన్ని కూడా మేము ఎంతో గౌరవంగా భావిస్తామని, కోట్లాది మంది దళితులు, అణగారినవర్గాల ప్రజల ఆత్మగౌరవాలకు ఆయన ప్రతీక అన్నారు. బీజేపీ అహంకారంతో వాస్తవముఖచిత్రానికి అద్దం పట్టేలా ఉన్న అమిత్ షా వ్యాఖ్యలకు అండగా ప్రధాని మాట్లాడటంఅంబేద్కర్ వ్యతిరేక వైఖరిని తేటతెల్లం చేసిందని పేర్కొన్నారు. చట్టాలు,న్యాయాలు అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఉన్నాయని బీసీలుగా చెప్పుకొనే మోదీ, అమిత్‌షా కూడా అంబేద్కర్ రాజ్యాంగం వల్లే పదవులు పొందారని గుర్తుచేశారు. దేశంలో బీజేపీ కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ విభజించి పాలించే విధానంతో ముందుకు సాగుతుందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం ఆదానిని నెత్తిన పెట్టుకుని అంబేద్కర్ నేలకేసి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో బీజేపీ రాజ్యాంగంపై సానుకూలంగా చర్చ కొనసాగించకుండా దానిని అడ్డుకుంటూ రాజ్యాంగాన్ని అవమానించార న్నారు. బీజేపీ స్వార్థపూరిత రాజకీయాలను ఎండగడతామన్నారు.

పార్లమెంట్ నిండు సభలో అంబేద్కర్‌ను అవమానించేలా అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొనే వరకు పోరాటం చేసాన్నారు. నేడు హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన అనంతరం జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీమాన్ తోట వెంకన్న, వీసం సురేందర్ రెడ్డి, వీరమల్ల రంజిత్‌రెడ్డి, మారుపాటి వంశిరెడ్డి, కట్ట రఘుపాల్‌రెడ్డి, రహిమున్నీసాబేగం, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి ఆర్థిక స్వాతంత్ర్యం తెచ్చిన మేధావి పీవీ : మంత్రి పొన్నం





నవతెలంగాణ-భీమదేవరపల్లి

దేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన మేధావి మాజీ ప్రధాని భారతరత్న దివంగత పీవీ నరసింహరావు అని బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని పీవీ స్వగ్రామం వంగరలో సోమవారం సాయంత్రం వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు నాయకులు పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వారసత్వ రాజకీయంగా కాకుండా తన సొంత మేధాశక్తితో రాజకీయాల్లో రాణించారన్నారు. ఆర్థికంగా ఈ దేశాన్ని బతికించింది పీవీయేనన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గురుకుల పాఠశాలలు ఏర్పాట్లు కోసం పీవీ చొరవ గొప్పదన్నారు. గురుకుల పాఠశాలలు సత్ఫలితాలు ఇవ్వడంతో దేశంలో నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయించారన్నారు.100 తరాలు గుర్తించుకునేలా పీవీ దేశానికి సేవచేశారని కొనియాడారు వంగరలో నవోదయ పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. పీవీ స్మారకార్థం వంగరలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ తీసుకుంటానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణిదేవి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా, పీవీ కుమారుడు ప్రభాకర్‌రావు, హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, పీవీ కుటుంబ సభ్యులు పీవీ మదన్‌మోహన్, సీతారామారావు,సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మొండయ్య, రమేష్ , వెంకటరెడ్డి అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నూతన మార్కెట్ విధానాన్ని ఉపసంహరించాలి

- రైతు సంఘాలతో తక్షణమే చర్చలు జరపాలి
- ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-సుబేదారి

కేంద్ర ప్రభుత్వ నూతన మార్కెట్ విధానాన్ని ఉపసంహరించాలి, రైతు సంఘాలతో తక్షణమే చర్చలు జరపాలని, పంజాబ్ సరిహద్దులో రైతుల పోరాటంపై అణిచివేతను ఆపాలని ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చుక్కయ్య డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో చుక్కయ్య మాట్లాడుతూ గ్రేటర్ నోయిడాలో జైల్లోఉన్న రైతు నాయకులను విడుదల చేయాలన్నారు. రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక, ప్రజా సంఘాల తో మాట్లాడి ప్రకటనలు పోస్టర్ రిలీజ్ చేయాలన్నారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్రం సంయుక్త కిసాన్ మోర్చ పిలుపులో భాగంగా కలెక్టర్ బంగ్లా ఎదురుగా కీర్తి స్థూపం దగ్గర రైతులు, వ్యవసాయ మార్కెటింగ్ పై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పాలసీ పత్రం కాపీలను దగ్ధం చేసి నిరసనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా రైతు సం ఘం నాయకులు ఎస్ రెడ్డి హంసారెడ్డి, రాములు, ఎస్.రవి, ఎంఎస్.రావు, శివాజీ, జిల్లా రైతు సంఘాలు నాయకులు పాల్గొని ప్రసంగించారు.

డాక్టర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు దేశ ప్రతిష్టను భంగపరచడమే

- సీపీఐ(ఎం) పశ్చిమ మండల కమిటీ కార్యదర్శి వీ.వీరన్న



నవతెలంగాణ-నయీంనగర్

దేశ రాజ్యాంగాన్ని తయారు చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై దేశానికి హోం మంత్రిగా ఉన్న అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశ ప్రతిష్టను భంగపరచడమే అని సీపీఐ(ఎం) హనుమకొండ పశ్చిమ మండల కార్యదర్శి వాంకుడోత్ వీరన్న అన్నారు. అంబేద్కర్ సెంటర్‌లోసోమవారం సీపీఐ (ఎం) పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో వీరన్నమాట్లాడుతూ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చల్లో అమిత్ షా డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా ఉన్నాయని విమర్శించారు. ఆయన తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారని విమర్శించారు. మోడీకూడా అమిత్‌షాను సమర్థించడం తీవ్ర అన్యాయమని ఆరోపించారు. అమిత్‌షాకు కేంద్ర హోం శాఖ మంత్రిగా ఉండే హక్కులేదని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజీనామా చేసే వరకు హనుమకొండలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు, అమీషాపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు ఎల్.దీప, హనుమకొండ పశ్చిమ మండల కమిటీ నాయకులు వల్లెపు రాజు, బొంత కొమురెల్లి, కుక్కమూడి రవీందర్, ప్రజాసంఘాల నాయకులు రవీంద్రచారి, డి.రమేష్, లాలూ, సాంబయ్య, ప్రభాకర్, మహిళా నాయకులు ఎం.రమా, మానస, విజయ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష నిరసన దీక్షకు సంపూర్ణ మద్దతు

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-నక్కలగుట్ట

సమగ్ర శిక్ష ఉద్యోగులు ఏకశిలా పార్కు వద్ద చేస్తున్న ధర్నా శిబిరాన్ని సోమవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం కేవీపీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖలో అనుసంధానంగా ఉన్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ డిమాండ్ చేస్తుందని, గత ప్రభుత్వం ఉద్యమకాలం నాడు కూడా కాంట్రాక్ట్ ఉద్యోగులు మన తెలంగాణ బిడ్డలేనని 14ఏళ్ల ఉద్యమాన్ని నిర్మించింది. ఆ ఉద్యమం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ల ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నడిపి ఈ కాలంలో రెగ్యులర్ చేయకపోగా కనీసం నిత్యావసర సరుకులకు, రోజువారి ఖర్చులకు సరిపోయే వేతనం కూడా ఇవ్వలేదన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ దానిని అమలు చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ధర్నాలు చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నాడు టీపీసీసీ అధ్యక్షుడు హోదాలో హనుమకొండలోని ఏకశిలా పార్కు వద్దకు దీక్షా శిబిరానికి వచ్చి మిమ్మల్ని చాయ్ తాగుతున్నంత సేపట్లో రెగ్యులర్ చేయొచ్చని చెప్పాడు.

మా ప్రభుత్వం ఏర్పడితే మిమ్మల్ని పిలిచి సచివాలయంలో చాయ తాగుతూ రెగ్యులర్ చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు ఎదురుచూసిన స్పందించడం లేదని మండిపడ్డారు. వెంటనే వీరిని రెగ్యులరైజ్ చేయాలని, లేనిపక్షంలో వీరికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముడుసు నారాయణ, కాడబోయిన లింగయ్య, చందర్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్వే చేసిన ఉపాధ్యాయులకు సీసీఎల్‌లు ఇవ్వాలి



నవతెలంగాణ-సుబేదారి

కులగణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సీసీఎల్స్ మంజూరు చేయాలని టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డీఈవో డి.వాసంతి కి వినతిపత్రం అందజేశారు. నవంబర్ 6 నుంచి డిసెంబర్ మాసం వరకు జరిగిన కులగణన సర్వేలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సాధారణ సెలవుదినాల్లో సైతం సర్వేనిర్వహించారన్నారు. ఈ సందర్భంగా లీవ్‌రూల్స్ ప్రకారం ఆ సెలవు దినాలకు సంబంధిత ఉపాధ్యాయులకు సీసీఎల్స్ మంజూరు చేయాలని డీఈఓకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. గత వేసవి సెలవుల్లో జరిగిన లోకసభ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు ఉత్తర్వులు త్వరలో విడుదల చేయనున్నట్లు యూటీఎఫ్ నాయకులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, జిల్లా కోశాధికారి డి.కిరణ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు సీఎస్ఆర్ మల్లిక్, సీహెచ్.లింగారావు తదితరులు పాల్గొన్నారు.

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సుబేదారి

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక (టిజీఎన్‌పిడిసిఎల్ కంపెనీ) సోమవారం తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ టిజీఎన్‌పిడిసిఎల్ కంపెనీ 5వ మహాసభ హనుమకొండ పట్టణం జీడబ్ల్యూఎంసీ 49ం డివిజన్‌లోని డిప్లొమా అసోసియేషన్ బిల్డింగ్‌లో జరిగింది. ఈ మహాసభలో కొత్తకమిటీని ఎన్నుకున్నారు.ఎన్పీడీసీఎల్ కంపెనీ కొత్తబాడీ గౌరవాధ్యక్షులు జి.ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షులు జి.ఆంజనేయులు, కార్యదర్శి బొల్లే వెంకటరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ జి శ్రీనివాసరావు, కె.అనిల్, కె.శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వర్మ శివ,కష్ణ, లక్ష్మీనారాయణ, గణేష్, జాయింట్ సెక్రటరీ ఎం.కుమారస్వామి, సురేంద్ర రెడ్డి, ట్రెజర్ ఎల్.శ్రీనివాస్, కమిటీ సభ్యులు కమలాకర్, జెకె శ్రీను, పూర్ణాచారి, కోటి, వెంకటేష్, రవి, చంద్రశేఖర్, లీలావతిలుగా ఎన్నికయ్యారు.

తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ టిజీఎన్‌పిడిసిఎల్ కంపెనీ మహాసభ కంపెనీ అధ్యక్షులు జి.ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు టిజీఎన్పిడిసిఎల్ కంపెనీ గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. ఈశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి జి.గోవర్ధన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నలువాల స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కంపెనీ కార్యదర్శి ఎం.ప్రసాద్ రెండేళ్ల నివేదికను ప్రవేశపెట్టారు. ఈ మహాసభకు టిజీఎన్పిడిసిఎల్ కంపెనీ యూనియన్ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్,వరంగల్, అదిలాబాద్ జిల్లాలకు ప్రతినిధులు హాజరయ్యారు. ఈ మహాసభకు యూనియన్ కంపెనీఅధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేశారు. విద్యుత్ సవరణల బిల్లు 2022ను రద్దు చేయాలని, విద్యుత్‌సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ ఇవ్వాలని, 1999 సంవత్సరం తర్వాత నియమితులైన విద్యుత్ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆర్టిజన్ ఓ అండ్ ఎమ్ ఉద్యోగులపై పని ఒత్తిడిని తగ్గించాలన్నారు.

విద్యుత్ ఉద్యోగులందరికీ అన్ లిమిటెడ్ మెడికల్ క్రెడిట్ కార్డు ఇవ్వాలని, అన్ మ్యాన్ కార్మికులకు నేరుగా బ్యాంక్ అకౌంట్ ద్వారా వేతనాలు ఇవ్వాలి, రూ.1కోటి ఇన్సూరెన్స్ కల్పించాలని, ఖాళీలు, అన్‌యూస్డ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, బిల్ కలెక్టర్, పీసు రేటు కార్మికుల కనీస వేతనముతో పాటు ఈఎస్ఐ, ఈపీఎఫ్ కల్పించాలని ఈ మహాసభలో పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రాజు కంపెనీ ఓబి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్మెల్‌లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోని కార్మెల్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు సోమవారం జరిగాయి. క్రీస్తు జన్మవృత్తం నాటికను బాలలు ప్రదర్శించిన నాటికలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులుగా ఫాదర్ ఆరోగ్యం హాజరయ్యారు. ప్రిన్సిపాల్ సిస్టర్ లెస్సల్, సిస్టర్ వినీత, సిస్టర్ అర్చన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐడియల్ స్కూల్‌లో ఘనంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలు





నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

50 సంవత్సరాల ఐడియల్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు హనుమకొండ, ప్రకాష్‌రెడ్డిపేట్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు ఏఎస్పీ బి.సదానందం, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటర్ మానస రాంప్రసాద్, లయన్ చంద్రశేఖర్ ఆర్య హాజరుకాగా పూర్వవిద్యార్థులతో పాటు ప్రస్తుత విద్యార్థులు తల్లి దండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు. హనుమకొండ నగరంలోని ఐడియల్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు సిద్ధమైంది.విద్యారంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న ఐడియల్ స్కూల్ 50వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ సయ్యద్ ఇక్బాల్ మొహుద్దీన్, ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ సయ్యద్ షోజవుద్దీన్ ఫెరోజ్, ఐడియల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్ గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆనందింప చేసి కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశభవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి అందుకుభిన్నంగా ఐడియల్‌స్కూల్ ఉన్నత పాఠశాల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నేటి సమాజంలో యువత చెడుమార్గాలకు పోకుండా క్రమశిక్షణతో ఉండేందుకు పాఠశాలలో విద్యార్థులకు సైబర్‌నేరాల పట్ల, మత్తు పదార్థాల పట్ల దూరంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను శిక్షణ ఇవ్వాలని సూచించారు. దేశ భవిష్యత్తును విద్యార్థుల పైనే ఆధారపడి ఉందని అందుకు పాఠశాల యాజమాన్యం కృషి అభినందనీయమన్నారు.

ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్య సించడంతోపాటు అన్నిరంగాల్లో అర్హత సాధిస్తున్నారన్నారు. పాఠశాల యాజమాన్యం విద్యతోపాటు సామాజిక సేవలు కూడా నిర్వహిస్తూ, సమాజ అభివృద్ధికి సహాయపడుతుందని తెలిపారు.పాఠశాల యాజమాన్యాన్ని అభినందిస్తూ, ఇతర పాఠశాలలకు ఐడియల్ స్కూల్ మార్గదర్శకంగా ఉంటుం దని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా వివిధ అంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

7

హనుమకొండ

మంగళవారం | డిసెంబర్ 24, 2024 | www.navatelangana.com

పంట ఉత్పత్తులను మార్కెట్‌లోనే అమ్ముకోవాలి

వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్

నవతెలంగాణ-కాశిబుగ్గ

రైతులు తమ పంట ఉత్పత్తులను మార్కెట్ యార్డులోనే అమ్ముకోవాలని మార్కెటింగ్ శాఖ వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ అన్నారు. సోమవారం చరణ్ సింగ్ జయంతి సందర్భంగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు తమ పంట ఉత్పత్తులను వ్యవసాయ మార్కెట్లలో అమ్ముకోవడం వల్ల పోటీ వల్ల మంచి ధర, ఖచ్చితమైన తూకం, సత్వరమైన చెల్లింపులు ఉంటాయని రైతులకు వివరించారు. అనంతరం ఆర్ డిడిఎం పద్మావతి మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి లతో కలిసి ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ రైతులను ఘనంగా సన్మానించి, లంచ్ బాక్స్ లను గుర్తుగా ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ తమను గుర్తించి సన్మానించడం సంతోషంగా ఉందని, అలాగే రైతులు పండించిన పంటలకు మంచి ధరలు,మార్కెట్ లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

మాజీ మంత్రిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

హన్మకొండ పట్టణంలో వివిధ శుభకార్యములకు వస్తున్న బిఆర్ఎస్ నేత,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్ ఆధ్వర్యంలో హసన్ పర్తి మండలం సీతంపేట క్రాస్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాజీ మంత్రి హరీష్ రావుకు పూల బొకే అందించి, శాలువాతో సత్కరించారు. హరీష్ రావును కలిసిన వారిలో బిఆర్ఎస్ నాయకులు పాపిశెట్టి శ్రీధర్,పాడ్డి మల్లారెడ్డి,ఇమ్మడి రాజేందర్, బోడ యుగేందర్, వేల్పుల సాయికుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

లియాఫీ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్, ఎల్ఐసి సీఎం క్లబ్ మెంబర్ కోమటి వీరస్వామి ప్రథమ సంవత్సరిక కార్యక్రమం సోమవారం ఆయన స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి లియాఫీ పరకాల శాఖ అధ్యక్షులు బూర బాబు, గౌరవ అధ్యక్షులు ఆకుల రవీందర్, డివిజన్ ఉపాధ్యక్షులు దేశిని రాజేశం గౌడ్, బ్రాంచ్ కోశాధికారి ఏ.శ్రీనివాస్, సెక్రెటరీ పింగళి దేవేందర్‌రెడ్డి, కుమారస్వామి, రాజేశ్వరరావు, లియాపి 2924/2000 బ్రాంచ్ అధ్యక్షులు వేముల కుమారస్వామి, జాయింట్ సెక్రెటరీ నామాల రమేష్, గ్రామ పెద్దలు బాసాని లక్ష్మీనారాయణ సందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

టీఆర్‌పీఎస్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీకి సన్మానం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాకకు చెందిన మాజీ ఎంపీటీసీ వావిలాల వేణుగోపాల ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీగా ఇటీవల రాష్ట్ర అధ్యక్షుడు వల్లకటి రాజ్‌కుమార్ సమక్షంలో ప్ర మాణ స్వీకారంచేశారు. సోమవారం గ్రామంలోని పద్మశాలి సంఘ సభ్యులు, కులపెద్దమనుషులు వేణుగోపాలప్రసాద్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వావిలాల వీరయ్య, రాజేందర్, బొద్దుల మొగిలి, మాచర్ల రవి, చందనాల రాజేందర్, దాసరి రవి, మహేశ్వరం శంకర్, రంగు రాజేష్, పల్నాటి జలంధర్, ములుక రమేష్, రాకేష్, కొండ రాజు, శ్రీను, బాను పాల్గొన్నారు.

ఏకశిల హైస్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 25 ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్మస్ అని మనందరికీ తెలుసు. సర్వ మతాల సమ్మేళనం అయినా మన భారత దేశంలో అన్ని మతాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో సోమవారం కేయూసీ రోడ్ హనుమకొండ నందు గల ఏకశిల హైస్కూల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ వేడుకలకు చిన్నారులు మేరీ మాత, ఏంజిల్స్ , క్రిస్మస్ తాత వంటి దుస్తులతో చక్కగా ముస్తాబై రావడం జరిగింది. అందంగా అలంకరించిన క్రిస్మస్ ట్రీ చుట్టూ ఆటపాటలతో కోలాహలం చేశారు. క్రిస్మస్ విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నాట్యం అందరినీ ఆకర్షించింది. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరీ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, క్రిస్మస్ అనేది క్రైస్తవుల పండుగ అయినప్పటికీ విద్యార్థులు అన్ని మతాల వారిని సమానంగా గౌరవించాలని, సోదర భావంతో కలిసిమెలిసి మెలగాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు చేయడం హర్షనీయం అన్నారు. ముందస్తుగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , ఏకశిల ప్రిన్సిపాల్ బేతి శైలజా రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్వప్న, స్వాతి ,కల్పన ,సుమలత, మమత విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పీవీ నరసింహారావుకు ఘన నివాళులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా హసన్ పర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి రజిని కుమార్,66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం పీవీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాడి మల్లారెడ్డి,చంద్రమోహన్, బోడ యుగంధర్, ఇమ్మడి రాజేందర్, మేకల రాజేందర్, నదునూరి నాగరాజు, ఆరెపల్లి శ్రావణ్, గరిగే మురళి, దాడి మల్లయ్య, వేల్పుల సాయి,నల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-దామెర

మండలం ఓగులాపూర్‌కు చెందిన మన్నెం అనంతరెడ్డి ఇటీవల మతి చెందగా 1978-79లో దామెర ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న మిత్రులు సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆయన మతికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి బాధిత కుటుంబానికి రూ.6 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ లక్ష్మీనారాయణ రిటైర్డ్ ఎస్సై, వనజ, రవీంద్ర చారి, దామెర సురేందర్ రిటైర్డ్ ఎస్ఐ, రాంభూపాల్ రెడ్డి, ఎన్ రెడ్డి రాజిరెడ్డి, జితేందర్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని పీవీ : ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని బహుముఖ ప్రజ్ఞాశాలి బహు భాష కోవిదుడు పి.వి. నరసింహ రావు వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ ఏం.పి. కడియం కావ్య వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్ నాగరాజులు పి.వి. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హన్మకొండ బస్టాండ్ వద్ద ఉన్న పి.వి. కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అనర్గళంగా 17 భాషలు మాట్లాడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు, ఆర్థశాస్త్రం, చరిత్ర, చట్టం, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి అని ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే 1972 లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్థను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచారు ఆయన హయాం లోనే దేశంలోనే మొదటిసారి పేద విద్యార్థులకి రెసిడేన్సియల్ విద్య ను ప్రారంబించారు. దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని పగ్గాలు చేపట్టిన దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గాడిన పెట్టిన మాహా మేధావి పార్టీకి కష్ట కాలంలో అండగా, అధిష్టానానికి విధేయుడిగా ఉంటూ, ఆర్థిక మాంద్యం లాంటి సంఘటనలు ఎదుర్కొన్న సమర్థ తమైన నాయకుడు పి.వి. నరసింహ రావు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, వీసం సురేందర్ రెడ్డి, వీరమల్ల రంజిత్ రెడ్డి, కట్ల రఘు రఘుపాల్ రెడ్డి రహీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలి

- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకొని రెగ్యులర్ చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 17 రోజులుగా చేస్తున్న సమ్మె లో భాగంగా హనుమకొండ ,వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్న దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకొని వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని తక్షణమే పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని భరోసా కల్పించారు. మీ ఆందోళనలో భాగస్వామ్యం కల్పించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ప్రభుత్వ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తదితర రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరణ చేసి తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దీక్షా శిబిరంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు ఎండి షఫీ, డి శ్రీధర్, మనోజ, జ్యోతి మొగిలిచర్ల శ్రీనివాస్, తదితర 600 మంది ఉద్యోగులు దీక్ష శిబిరంలో ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి : కలెక్టర్

- కలెక్టరేట్ పరిసరాలు, శాఖల్లో పరిశుభ్రత పాటించాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి అనంతరం ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్నతో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, మండలాలు, గ్రామ పంచాయతీల వారీగా నివేదిక ఆధారంగా మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు నిదానంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, ఆయా మండలాలు, గ్రామాలను సందర్శించి, పర్యవేక్షించాలని, పంచాయతీ కార్యదర్శులు ద్వారా ఎంపిడిఓ లతో సమన్వయం చేసుకుంటూ ఈ సర్వే ప్రక్రియలో వేగం పెంచి, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఫ్లోర్ ల వారీగా కమిటీలను ఏర్పాటు చేశామని, ఆ కమిటీలచే ఆయా శాఖల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్‌డిఓ వసంత, డిఎఓ రామారావు నాయక్, డీఎం సీఎస్ హతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన తహసిల్దార్

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మున్నా చర్చిలో ప్రభుత్వం క్రైస్తవులకు కానుకగా అడ్వాన్స్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించే నిర్వహణలో భాగంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు అనంతరం పెద్ద సంఖ్యలో అధికారులు క్రైస్తవులకు పలువురికి భోజన వసతి కల్పించారు. వర్ధన్నపేట మున్న చర్చిలో వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్ ఆర్ఐ హసిన్ చర్చి ఫాస్టర్ జీవామతం చేతుల మీదుగా కేక్ కట్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వాన్స్ వేడుకలను నిర్వహించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ జిల్లా నాయకులు పోశాల వెంకన్న స్థానిక పలువురు ప్రజా ప్రతినిధులతో క్రైస్తవులు చర్చి పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళా సంక్షేమం కోసం సహాయత కమిటీలు

నవతెలంగాణ-సంగెం

మహిళల సంక్షేమం కోసం మహిళా సహాయత కమిటీలు పని చేయాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఇందిర అన్నారు. సోమవారం ఉదయం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పద్మశాలి భవన్ లో గ్రామస్థాయి మహిళా సహాయత కమిటీలను ఏర్పాటు చేసి, శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.మహిళ సమస్యలను తెలుసుకొని, వారికి సహకరించే సంస్థలను, వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.గ్రామాలలో మ హిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్, ఆశవర్కర్, యూత్, రైతు, వార్డు మెంబర్లు సభ్యులుగా సర్వోదయ మహిళా సహాయత కమిటీ ని ఏర్పాటు చేసి, మహిళా చట్టాలు, సహకరించే వ్యవస్థ లపై శిక్షణలు, క్షేత్ర సందర్శన లతో వారి నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతోందని అన్నారు. గ్రామ స్థాయి లో మహిళా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కమిటీలు కృషి చేసి మహిళలకు హింస లేని,సంక్షేమ సమాజాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సహాయత కమిటీ సభ్యులు రాధిక మాట్లాడుతూ కమిటీలు గ్రామంలో మహిళ సమస్యల గురించి, అన్ని శాఖలను సమన్వయం చేస్తూ సమిష్టి గా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ మహిళ సహాయత కమిటీ సభ్యులు, వరంగల్ సఖి సెంటర్ తిరుమల, సర్వోదయ సంస్థ కోఆర్డినేటర్ వనిత తదితరులు పాల్గొన్నారు.



చెన్న ప్రవీణ్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం వర్ధన్నపేట పట్టణానికి చెందిన చెన్న .ప్రవీణ్ కుమార్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. గోవాలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ప్రవీణ్ పీహెచ్‌డి పట్టా పొందారు. డాక్టర్ సైదిరెడ్డి పర్నే గైడెన్స్ లో రాడార్, స్టెల్త్ అప్లికేషన్స్ లో ఉపయోగించే నానో పదార్థాలపై చేసిన పరిశోధనకుగాను ప్రవీణ్‌కు డాక్టరేట్ ప్రకటించారు. 'ది రోల్ ఆఫ్ ట్రాన్సిషన్ మెటల్ డోపింగ్ ఇన్ స్పైన్ల్ అండ్ హెక్సా గోనల్ స్ట్రక్చర్డ్ నానో కంపో సిట్స్ - ఇన్ఫ్లుయెన్స్ ఆఫ్ డై ఎలక్ట్రిక్ అండ్ మైక్రోవేవ్ అబ్సార్షన్ ప్రాపర్టీస్' అనే అంశంపై థీసిస్ ను విజయవంతంగా సమర్పించినట్లు ప్రవీణ్ తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి ఎమ్మెస్సీ (ఫిజిక్స్), ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంటెక్ పూర్తి చేసిన ప్రవీణ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఇంటెల్ టెక్నాలజీస్‌లో ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. కుటుంబసభ్యులు,అధ్యాపకుల ప్రోత్సాహంతోనే తాను డాక్టరేట్ అవార్డు సాధించగలిగానని ప్రవీణ్ పేర్కొన్నారు. ప్రవీణ్‌కు డాక్టరేట్ అవార్డు రావడంపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

యాసంగిలో సబ్సిడీపై వరి విత్తనాలు

నవతెలంగాణ-సంగెం

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలను ప్రస్తుత యాసంగి సీజన్లో అందిస్తున్నదని మండల వ్యవసాయ శాఖ అధికారి చట్ల యాకయ్య తెలిపారు. మండలంలోని వరి విత్తనాలు కావాల్సిన వివిధ గ్రామాల రైతులు సద్వినియోగపరచుకోగలరని ఆయన కోరారు. వరి విత్తనాలలో సబ్సిడీ కింద వచ్చే రకం ఆర్ఎస్ఆర్ 15048 ఒక కేజీ విత్తనానికి మొత్తం ధర 46 రూపాయల 66 పైసలుఅందులో సబ్సిడీ 20 రూపాయలు, రైతు కట్టవలసిన వాట 26రూపాయల 66 పైసలు, ఎం టి యు1010 వరి రకం విత్తనాలకు ఒక కిలోకు మొత్తం ధర 39 రూపాయలు 80 పైసలు అందులో సబ్సిడీ పది రూపాయలు, రైతు కట్టవలసిన వాటా 29 రూపాయల 80 పైసలు, కావున ఆసక్తి గల రైతులు తమ యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్ ఇచ్చి వ్యవసాయ విస్తరణాధికారి దగ్గర తీసుకోగలరని తెలియజేశారు.

పల్లార్‌గూడ రేషన్ డీలర్ మృతి

నవతెలంగాణ-సంగెం

మండలంలోని పల్లార్ గూడ గ్రామ రేషన్ షాప్ డీలర్ కక్కెర్ల సమ్మయ్య ఆదివారం రాత్రి మతి చెందారు. సోమవారం ఆయన మతికి సంతాపం తెలియజేస్తూ, మండల రెవెన్యూ సిబ్బంది, జిల్లా,మండల రేషన్ డీలర్ సంఘం సభ్యులు మతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఘనంగా నివాళులు అర్పిస్తూ అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దవార్ భాలాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి దామోదర్, ఖిలా వరంగల్,గీసుకొండ మండలాల అధ్యక్షులు మంద భారతి, రాంచంద్రం,శంకర్ రావు,ఖిలా వరంగల్ ప్రధాన కార్యదర్శి మహేందర్ తో పాటు సంగెం మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని హౌజుబుజుర్గు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ షేక్ ఇమామ్ తల్లి హుస్సేన్ బి కురువద్దు రాలై అనారోగ్యంతో మతి చెందారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం మండలంలోని కాంగ్రెస్ నాయకులు హుస్సేన్ బి పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కమలాపురం రమేష్, మండల అధికార ప్రతినిధి ఎంఎ గఫూర్, వర్కింగ్ ప్రెసిడెంట్, పరికరాల వాసు , ఆలువాల రవి, , పరకాల యూత్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ దామెర రాజు, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు మండల కుమారస్వామి, గ్రామ యూత్ ప్రెసిడెంట్ షరీఫ్ ,టీసీ హుస్సేన్, బొల్లెపల్లి సురేష్ జన్ను కుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు, ఎంపీపీ మండల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తహసిల్దార్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఇందిరానగర్ రైతు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

తన వ్యవసాయ భూమికి వెళ్లే బాటను భూకబ్జా చేస్తున్నారని న్యాయం చేయాలని తహసిల్దార్‌ను కోరితే రూ.2 లక్షలు ముట్టజెపితే న్యాయం చేస్తానని మండల కేంద్రం శివారులోని తను కాస్తులో ఉన్న తన సొంత వ్యవసాయ దారిని, సమాజంలో పలుకుబడి కలిగిన డాక్టర్ తిప్పాని సుధాకర్ ఆక్రమించుకుంటున్నారాని, స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్ కు ఫిర్యాదు చేస్తే, ఆ భూమి కమర్షియల్ 2 లక్షల రూపాయలు తీసుకునిరా అని అన్నారని ,ఇందిరా నగర్ గ్రామానికి చెందిన రైతు జల్లి సారయ్య సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. తను రెండు లక్షల రూపాయలు లంచం ఇవ్వలేదని తన ప్రత్యర్థి డాక్టర్ తిప్పాని సుధాకర్ దగ్గర ఆ డబ్బులు తీసుకుని, తన బాటను డాక్టర్ తిప్పని సుధాకర్ బాటగా తహసిల్దార్ మార్చారని జల్లి సారయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు. జరిగిన సంఘటనపై పూర్తి విచారణ చేసి తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు. ఇదే విషయమై తహసిల్దార్ జగత్ సింగ్ ను నవతెలంగాణ దినపత్రిక మండల ప్రతినిధి వివరణ కోరగా, జల్లి సారయ్య తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పొత్తుల దారిని అందరు కలిసి వాడుకోవాలని మాత్రమే సూచించానని అన్నారు. ఈ విషయం గత ఆరు నెలలుగా హైకోర్టులో పెండింగ్లో ఉందని, ఇప్పుడు దానితో తనను బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని అన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ-ధర్మసాగర్

ఈ69 తెలుగు గళం న్యూస్ ఆధ్వర్యంలో సమాజ సేవే లక్ష్యంగా ఈ69 తెలుగు గళం సంస్థ స్టేట్ బ్యూరో ఎండి.సలీం, హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అనిల్ రాజ్ ల సహకారంతో ముప్పారం గ్రామంలోనీ ఎస్సీ కాలనీలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో అనిల్‌కుమార్, ఎంపీఓ సయ్యద్‌అఫ్జల్, ఎస్సై నరసింహారావు, ఏఎస్ఐ సమ్మిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొని పేద వృద్ధులకు,వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో అనిల్ కుమార్ మాట్లాడుతూ చలికాలంలో ఆరోగ్య పరమైన సమస్యలు వస్తాయని మానవతా దృక్పథంతో బడుగు బలహీన వర్గాలకు ఈ69 తెలుగు గళం న్యూస్ యాజమాన్యం తరుపున దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం హర్షించ దగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చిట్యాల రమేష్, చిట్యాల రమేష్, అన్నం లక్ష్మి నారాయణ, స్టీఫెన్ రాజ్, వలిమపాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏకశిలా పార్క్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సుబేదారి

ఏకశిలా పార్క్ సమస్యలు పరిష్కరించాలని ఏకశిలా పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందించామని అసోసియేషన్ అధ్యక్షులు వంగ రాజిరెడ్డి తెలిపారు. హనుమకొండ బాల సముద్రంలో లోని ఏకశిలా పార్కులో ప్రధాన సమస్య మూత పడిన టాయ్ లెట్ ను వెంటనే ఉపయోగంలోకి తేవాలి. టాయిలెట్ కట్టించి కొంతకాలంగా మున్సిపల్ పరిధిలో మెయింటైన్ చేశారు.కానీ గత 2 సంవత్సరాల నుండి మూతపడి వుంది. ఏకశిల పార్కుకు సుమారుగా 2000 మంది రోజువారీగా వాకర్స్ వస్తుంటారు.టాయ్ లెట్స్ లేకపోవడంతో వాకర్స్ అసౌకర్యంగా ఇబ్బందులకు గురవుతున్నారు. పార్కులో వాకింగ్ ట్రాక్ పై కొన్ని పెద్ద చెట్లు ఎండిపోయి ప్రమాదం ఉంది వెంటనే వాటిని తొలగించాలని, పార్కు గ్రీనరీ కి కొన్ని లక్షల ఖర్చు చేసి మొక్కలు నాటించారు కానీ వా అవి ఎండిపోతున్నాయి. కావున ఒక మాలిని ప్రత్యేక కార్మికున్ని కెటాయించాలని అదేవిధంగా పార్క్ ప్రక్కన మున్సిపల్ డస్ట్ బిన్ తో దుర్వాసనతో వాకర్స్ ఇబ్బంది పడుతున్నారు. పార్కులో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండుటకై పార్కులోగా గదిని నిర్మించి వాచ్మెన్ ను నియమించాలని, ఎక్కువమంది పరిశుద్ధ కార్మికులను నియమించాలని ఏకశిలా పార్క్ వాకర్స్ అసోసియేషన్ హన్మకొండ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని అధ్యక్షుడు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ ఏకశిలా పార్కులో సాధ్యం అంతవరకు వినతిలో ఇచ్చిన సమస్యలన్నీ పరిష్కారానికి కృషి చేస్తానని సంబంధిత అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారి రాధారపు మేనకకు సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ సూచించినారు. ఈ వినతి అందించిన కార్యక్రమంలో ఏకశిలా పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంగ రాజిరెడ్డి, చీఫ్ అడ్వైజర్ పచ్చిమట్ల ఎల్లా గౌడ్, గౌరవ అధ్యక్షులు చాడ దశరథరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్నాల సోమయ్య పి.ఆర్.ఓ, వేల్పుల సారంగపాణి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తలుపు రంధ్రం గుండా వెళ్లి స్టీల్ ప్లేట్లపై యాసిడ్ పోసి

కాట్రపల్లి జడ్పీహెచ్ఎస్‌లో వెలుగు చూసిన సంఘటన

నవతెలంగాణ-శాయంపేట

నిరుపేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి గదిలోని విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినే స్టీలు ప్లేట్లపై, బెంచీలపై, నేలపై యాసిడ్ పోసి ఉన్న సంఘటన సోమవారం ఉదయం వెలుగు చూసింది. గ్రామస్తుల కథనం ప్రకారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం పాఠశాల ముగియగానే తరగతి గదులకు తాళాలు వేసి వెళ్లిపోయారు. తిరిగి సోమవారం ఉదయం పాఠశాల ప్రారంభ వేళలో ఎనిమిదవ తరగతి గది తెరిచి చూడగా విద్యార్థులు భోజనం చేసే ప్లేట్లపై, బెంచీలపై, తరగతి నేలపై యాసిడ్ పోసి ఉండడంతో ఉపాధ్యాయులు ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ తరగతి గదిని ప్రస్తుతం స్టోర్ రూమ్ గా వినియోగిస్తున్నారు. ల్యాబ్ లో వినియోగించే రసాయనాలు కూడా నిల్వ ఉన్నాయి. ఈ విషయాన్ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాధమ్మ మాజీ సర్పంచ్ ఒంటేరు వనమ్మ వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జగన్, యువకులకు ఉపాధ్యాయులు సమాచారం అందించారు. గ్రామ యువకులు హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు దేవేందర్ కు సమాచారం ఇవ్వగా, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల అభివృద్ధికి 12 లక్షలు మంజూరయ్యాయని, ముందుగా తలుపులు మరమ్మత్తులు చేసి ఉండాల్సిందని వారు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు తలుపు రంధ్రం గుండా ప్రవేశించి గదిలో ఉన్న యాసిడ్ వెదజల్లి ఉంటారని గ్రహించారు. ఇదే విషయమై పాఠశాల హెచ్ఎం సిహెచ్. రాజిరెడ్డిని వివరణ కోరగా ఉపాధ్యాయుల వేతనాల కోసం పరకాల ఎస్టిఓ ఆఫీస్‌కి వెళ్లినట్లు తెలిపారు. పాఠశాలలో జరిగిన సంఘటనలో కోతులు తలుపు రంధ్రం గుండా వెళ్లి ఉంటాయా, గుర్తు తెలియని వ్యక్తులు వెళ్లి ఇలా చేసి ఉంటారా అనే కోణంలో గ్రామస్తులు ఆలోచిస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తో తలుపుకు ఉన్న రంధ్రాన్ని వెంటనే రేకుతో మూసివేయాలని చెప్పినట్లు తెలిపారు.

వరంగల్

సీఎం కప్ ఖోఖో క్రీడలను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర స్థాయి కలెక్టర్ సీఎం కప్ 2024 క్రీడలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం రాష్ట్ర స్థాయి ఖో ఖో సీఎం కప్-2024 పై యువజన క్రీడల అధికారి సత్యవాణి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 27 నుండి 30 వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి ఖో ఖో సిఎం కప్ 2024 ఓసిటీ స్టేడియం, వరంగల్‌లో నిర్వహించుటకు జీడబ్ల్యుఎంసీ, జోనల్ మేనేజర్ టీజీఐసీ వరంగల్, ఆర్డీవో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్అండ్‌బీ, ఈ పీడీ మెప్మా, సోషల్ వెల్ఫేర్ అండ్ బీసీ వెల్ఫేర్ స్కూల్స్ ఆర్‌సీవోలు, ఈస్ట్ జోన్ డీసీపీ ట్రైబల్ వెల్ఫేర్ ఫుడ్ సేఫ్టీ అధికారులు సంబంధిత శాఖల అధికారుల సహకారంతో రాష్ట్రస్థాయి ఖోఖో సీఎం 2024 విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖ సహకరిస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణి ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి, డీఆర్‌వో విజయలక్ష్మి, డీఆర్‌డీవో రాంరెడ్డి, సంబంధిత అధికారులు, రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్, వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రెసిడెంట్ జంగా రాఘవరెడ్డి, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కలెక్టర్ తో ఖోకో సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలపై చర్చించారు. అలాగే జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీ కైలాష్ యాదవ్, ఖోఖో అసోసియేషన్ సెక్రటరీ శ్యామ్‌లు పాల్గొన్నారు.

సహకార బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

బ్యాంకు జిల్లా డైరెక్టర్ చెట్టుపల్లి మురళీధర్‌రావు.



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని ప్రతి ఒక్కరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని బ్యాంకు జిల్లా డైరెక్టర్ చెట్టుపల్లి మురళీధర్‌రావు కోరారు. మండల కేంద్రంలోని డీసీసీ బ్యాంకు నల్లబెల్లి బ్రాంచి లో ఉన్న సదుపాయాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది పథకంలో భాగంగా తక్కువ వడ్డీతో బంగారు ఆభరణాలపై తక్షణమే రుణాలు అందించే సదుపాయం, మహిళా సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వ సూచించే మహిళా సంఘాలకు రుణాలు అందజేత, ధనలక్ష్మి డిపాజిట్ పేరుతో రికరింగ్ డిపాజిట్‌లతో పాటు చిన్న మొత్తాల పొదుపులు ఇతర అనేక సదుపాయాలు డీసీసీ బ్యాంకులో ఉన్నాయని, 8 శాతం నుండి 10 శాతం వరకు వడ్డీ చెల్లించే సదుపాయం ఈబ్యాంకులో ఏర్పాటు చేయబడిందని తెలిపారు. బ్యాంకు పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగపరచుకొని బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డీసీసీ బ్యాంక్ మేనేజర్ షేక్. యాకుబ్‌పాషా, రైతులు, ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగ విద్యపై అవగాహన పెంచుకోవాలి

గౌతమి విద్యానికేతన్ హైస్కూల్ లో వినియోగదారుల సదస్సు..

స్టూడెంట్ కన్స్యూమర్ క్లబ్ ఏర్పాటు

నవతెలంగాణ- నెక్కొండ



పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు వినియోగ విద్యపై అవగాహన పెంచుకోవాలని కన్స్యూమర్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్గుపల్లి శ్రవణ్ కుమార్, జిల్లా వినియోగ సమాచార కేంద్రం (డీసీఐసీ) అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్ అన్నారు. నెక్కొండలోని గౌతమీ విద్యానికేతన్ హైస్కూల్‌లో సోమవారం జాతీయ వినియోగదారుల వారోత్సవాలను పురస్కరించుకొని వినియోగదారుల చైతన్య సదస్సు నిర్వహించారు. డిజిటల్ విధానం- వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారుల న్యాయ పాలన అనే అంశంపై డీసీఐసీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని కరస్పాండెంట్ అంతుల మురళీధర్, ప్రిన్సిపాల్ అనంతుల కల్పన, విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగంలతో కలిసి ఆవిష్కరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనంతుల కల్పన అధ్యక్షతన జరిగిన సమావేశానికి కన్స్యూమర్స్ ఫోరం ప్రతినిధులు హాజరయ్యారు. ఈసందర్భంగా పాఠశాలలో కరస్పాండెంట్ అనంతుల మురళీధర్ ఆధ్వర్యంలో స్టూడెంట్ కన్స్యూమర్ క్లబ్ ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చైతన్యవంతులైతే వారి తల్లిదండ్రులు సమాజంలోని ఇరుగుపొరుగు వారిని కూడా చైతన్య పరచడం సులభమన్నారు. ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కులు, బాధ్యతలు తెలుసుకొని ముందుకు సాగాలన్నారు. ఆకర్షణీయమైన ప్రకటనలు, ప్యాకింగ్ కవర్లు చూసి మోసపోవద్దని, వస్తువుల నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. డీసీఐసీ అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ కొనుగోలు సమయంలో విధిగా రశీదు పొందాలన్నారు. వస్తువుల సేవలు నాణ్యత విషయంలో నష్టపోయిన సందర్భంలో రశీదు ఆధారంగా పరిహారం పొందడం సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఎంఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరిగా రాజు ఎన్నిక

నవతెలంగాణ-నర్సంపేట

భారతీయ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్) తెలంగాణ సర్కిల్ ఆర్గనైజింగ్ సెక్రటరిగా వడ్లకొండ రాజు ఎన్నికయ్యారు. ఈనెల 22న హైదరబాద్‌లోని నారాయణ గూడలోని జాయింట్ సర్కిల్- 4 కాన్ఫరెన్స్ తెలంగాణ సర్కిల్ సర్దార్ పటేల్ ఆడిటోరియంలో బీఎంస్ మహాసభలో రాజు ఆర్గనైజింగ్ సెక్రటరిగా ఎన్నికయ్యారు. పోస్టల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని, ఈ పదవీకి సహకరించిన జాతీయ, రాష్ట్ర నాయకులకు రాజు కృతజ్ఞతలు చెప్పారు.

పీహెచ్‌సీలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణ ఆరోగ్య కేంద్రంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు సోమవారం వైద్య ఆరోగ్య సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్ విచ్చేసి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ ఈ క్రిస్మస్ మీ అందరి సంతోషం, ఆనందం, ప్రేమను తీసుకురావాలని కోరుకుంటున్నానన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూరు ఏరియా హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ సుధాకర్‌రాజు, డాక్టర్ చింత రమేష్, డాక్టర్ శంకర్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రమీలరావు, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ సారంగపాణి, డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో సోమవారం ప్రముఖ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తినేని జయప్రకాష్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్ర మేధావి అని విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు తోట రమేష్, శారద, ఉపాధ్యాయులు మంజుల, విజయలక్ష్మి, కవిత, కల్పన, కోమల, శ్రావణి, కృష్ణవేణి, ధనలక్ష్మి, సుధారాణి, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలతోనే ఆర్థిక వెసులుబాటు..



● ప్రగతి సేవా సమితి మండల కో-ఆర్డినేటర్ ఐనాల పరుశురాములు

నవతెలంగాణ-మరిపెడ:

పొదుపు సంఘాలతోనే ఆర్థిక వెసులుబాటుకలిగి అభివృద్ధి చెందుతారని ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో-ఆర్డినేటర్ ఐనాల పరశురాములు అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటీలోని లోక్యతండ, మండలంలోని పురుషోతామాయగూడెం గ్రామాల్లో ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ మహిళలు, రైతులు, కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేసే వారు వయసు, కుల, లింగ బేధం లేకుండా ప్రతి ఒక్కరూ పొదుపు సంఘాలుగా ఏర్పడి పొదుపు చేసుకొని ప్రస్తుత పరిస్థితులకు అనగుణంగా ఆర్థిక వెసులు బాటు కల్పించుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్ జిన్న లచ్చయ్య, మరిపెడ టౌన్ కో-ఆర్డినేటర్ బానోతు సరిత, పురుషోత్తమాయగూడెం గ్రామ కో-ఆర్డినేటర్ దాట్ల రమ, పొదుపు సంఘాల సభ్యులు ఎల్లయ్య, పానుగోతు దేవి, యాకమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలను రక్షించండి.. చదివించండి..

జిల్లా మహిళా సాధికారిక కేంద్రం

జెండర్ స్పెషలిస్ట్ నల్లమాస అరుణ

నవతెలంగాణ- మరిపెడ



అమ్మాయిలని రక్షించాలని, చదివించాలని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం అధికారులు అన్నారు. సోమవారం మరిపెడ మండలం గుండెపూడి లోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో "బేటి బచావో" "బేటి పడావో"అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మాయిని రక్షించండి అమ్మాయిని చదివించండి.. బాలికలు వాళ్ళకి ఉన్న హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, నేడు అమ్మాయిలకు, మహిళలకు రోజు రోజుకు వారిపై లైంగిక వేధింపులకు, హింసకు గురవుతున్నారని, వారికి రక్షణ కరువైందని అమ్మాయిలు వారికి వారు సమస్యలను పరిష్కరించే విధంగా తల్లి తండ్రులు, సమాజం వారిని గుర్తించే విధంగా మలుచుకోవాలన్నారు. తల్లి తండ్రులు ఆడపిల్లంటే గర్వముగా చెప్పుకునే విధముగా పేరు తీసుకురావాలన్నారు. బాల్య వివాహాలు గురించి, హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181,100, 1930 గురించి వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ అరుణ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

లయన్స్ క్లబ్ తొర్రూరు టీచర్స్ అధ్యక్షుడు సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర:

దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని లయన్స్ క్లబ్ తొర్రూరు టీచర్స్ అధ్యక్షుడు చింతల సురేష్, లయన్స్ క్లబ్ ఎఫ్‌డబ్ల్యూసీ డాక్టర్ వేలూరి శారద అన్నారు. వడ్డెకొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు, లయన్స్ క్లబ్ తొర్రూర్ టీచర్స్ ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్-సంధ్యారాణిల సహకారంతో పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పరీక్ష సామాగ్రిని సోమవారం అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమని ప్రతి ఒక్కరు పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షుడు రాయిపల్లి యాకయ్య, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ఇల్లందుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

29న జరిగే రాత పరీక్షను రద్దు చేయాలి

కలెక్టర్ ఆఫీస్ ఎదుట ఎఎన్ఎంల ధర్నా



నవతెలంగాణ-మహబూబాబాద్

ఈనెల 29న జరిగే ఏఎన్ఎంల రాత పరీక్షలను రద్దు చేసి సర్వీసు క్రమబద్ధీకరించాలని వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్, డీఎంహెచ్‌వోలకు వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా నాయకురాలు ఎండీ.నసీమాబేగం మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఎఎన్ఎంలకు వాత పరీక్షలను పెట్టే ఆలోచన విరమించుకొని రెగ్యూలర్ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎఎన్ఎంలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో స్నేహలత, అశ్విని, పార్వతి, వనిత తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ గవర్నర్ లీడర్‌గా అడ్వకేట్ లింగాల శ్రీనివాస్ నియామకం

నవతెలంగాణ-మరిపెడ



తొర్రూరు కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా మరిపెడ మండలం పురుషోత్తమయగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ అడ్వకేట్ లింగాల శ్రీనివాస్‌ను గవర్నమెంట్ అపాయింట్‌మెంట్ చేసినట్లు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో సివిల్ కేసులలో ప్రభుత్వం తరఫున కేసులను వాదించడానికి నియమించడం జరిగిందని వివరించారు. లింగాల శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ పూర్తి చేశాడు. 14 సంవత్సరాల అనుభవంతో అనేక కేసులు డీల్ చేసి తొర్రూర్ కోర్టులో గతంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా ఉచిత సర్వీస్ చేసి గుర్తింపు పొందాడు. ఈ అవకాశం కల్పించిన అందరికీ పేరుపేరునా లింగాల శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ..

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని కస్తూరిబా గాంధీ (కేజీబీవీ) పాఠశాలలో 31మంది పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను కాళోజి గుడ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ బాధ్యులు మైస శ్రీనివాస్ సారథ్యంలో సోమవారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాళోజి గుడ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వెనుకబడిన గిరిజన ఏజెన్సీ మండలంలోని కేజీబీవీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినిలకు పంపిణీ చేయడం అభినందనీయమని, విద్యార్థులు ఇలాంటి అవకాశం సద్వినియోగం చేసుకొని ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, ఏసీజీఈ మందుల శ్రీరాములు, జీసీడీవో విజయకుమారి, గుడ్ ఫ్రెండ్స్ టీమ్ మెంబర్స్ తోడేటి వెంకన్న, మేడ వెంకటేశ్వర్లు, దేవేందర్ రెడ్డి, దేవ్‌సింగ్, పూజారి తోలెం వెంకటేశ్వర్లు, రాంబాబు, ఎంఐఎస్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



నవతెలంగాణ -మరిపెడ

సీఎం కప్ క్రీడా పోటీలు మహబూబాబాద్ జిల్లాస్థాయి లో డిసెంబర్19 నుండి డిసెంబర్ 21 వరకు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత రాములు అన్నారు. సోమవారం విజేతలను అభినందించారు. ఈ పోటీలలో మరిపెడ ఉన్నత పాఠశాలకు చెందిన బి. లోకేష్, ఏడవ తరగతి యోగాసనాల్లో జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారని, బి.గౌతమి ఏడవ తరగతి బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగిందన్నారు. ఎం.పూజ బ్రాంజ్ మెడల్ గెలుచుకుందని. ఇదే పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గంగోత్రి కబడ్డీలో స్టేట్ లెవెల్ కు ఎంపిక కాబడింది. జిల్లా స్థాయిలో గెలుపొందిన వీరంతా డిసెంబర్ 27నుండి జనవరి 2వరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈసందర్భంగా విజేతలను వ్యాయామ ఉపాధ్యాయురాలు జె.రాజకుమారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనాచారి, శ్రీశైలం, ప్రకాష్, రమేష్ రెడ్డి, లెనిన్, సారయ్య, జహెదా, బాబురావు, మంజు శ్రీలు విద్యార్థినివిద్యార్థులను అభినందించారు.

వరికోత మిషన్ ఢీ..

పాలవాహనం డ్రైవర్‌కు గాయాలు

నవతెలంగాణ-గార్ల:

వరి కోత మిషన్ ఢీ కొని డైరీ పాల వాహనం డ్రైవర్ కు తీవ్ర గాయమైన సంఘటన సోమవారం తెల్లవారుజామున మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎస్‌కే.రియాజ్ పాషా తెలిపిన వివరాల ప్రకారం గార్ల లో పాలు డెలివరీ చేసి గంధం పల్లి వైపు వెళ్తున్న డైరీ పాల వాహనం మండలంలోని సీతంపేట గ్రామంలో వెళ్లగా పాఠశాల సమీపంలో గంధం పల్లి వైపు నుండి ఎదురు గా వస్తున్న వరి కోత మిషన్ వేగంగా వచ్చి పాల వాహనాన్ని ఢీ కొట్టగా పాల వాహనంలో ఉన్న డ్రైవర్ కు తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు 108 ద్వారా మానుకోట లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రి కి తరలించనట్లు తెలిపారు.అతివేగంగా, అజాగ్రత్తగా వరి కోత మిషన్ వాహనం నడిపి పాల వాహనం డ్రైవర్‌కు తీవ్రమైన గాయాలకు కారణం అయిన వరి కోత మిషన్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని పాల వాహనం డ్రైవర్ తోట రమేష్ తల్లి తోట పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా వరి కోత మిషన్ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు ఎస్సై రియాజ్ పాషా తెలిపారు.

పీవీ వర్ధంతి

నివాళులర్పించిన నాయకులు

నవతెలంగాణ-తొర్రూరు



ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా, నిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు 20వ వర్ధంతిని సోమవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పీవీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, పెదగాని సోమయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు జలీల్, నాయకులు హనుమాండ్ల నరేందర్‌రెడ్డి, ధరావత్ సోమన్న, గంజి ప్రసాద్‌రెడ్డి, ముద్దసాని సురేష్, వెంకన్నయాదవ్, మహేష్ యాదవ్, ఉపేందర్‌రెడ్డి, వెలుగు మహేశ్వరి, మనోహర్, మధు, చిదిరాల రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనుపై సస్పెన్షన్

నవతెలంగాణ-మహబూబాబాద్

సీరోల్ మండలం కాంపెల్లి తండా(సక్రంనాయక్ తండా) ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ధరంసోత్ శ్రీను విద్యార్థునిలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అశ్లీల వీడియోలను చూపించిన ఘటనలో సస్పెండ్ చేసినట్లు డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రాథమిక విచారణ ఆధారంగా వెంటనే సస్పెండ్ చేస్తున్నట్టు ఉత్తర్వులు ఇచ్చినట్లు డీఈవో తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లా సంక్షేమ శాఖ(డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్), బాల రక్షా భవన్ మహబూబాబాద్ వారిని ఎంక్వైరీ కమిటీ వేసి సమగ్ర విచారణకు నియమించినట్లు డీఈవో తెలిపారు.

క్రీడా ప్రాంగణం గేటుకు తాళం

అధికారులు స్పందించి తాళం తీయించాలి



.నవతెలంగాణ-తొర్రూరు

గత ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో గ్రామాల్లో, పట్టణ కేంద్రాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులోని ప్రభుత్వ హైస్కూల్‌లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో రూ.లక్షలు ఖర్చు చేసినట్లు బిల్లులు పెట్టుకొని క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసినట్లు స్థానికులు, క్రీడాభిమానులు పేర్కొన్నారు. ఇక్కడ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయాల్సిన కనీస వసతులు దేవుడెరుగు. కనీసం ఆడుకోవడానికి కూడా వీలు లేకుండా హైస్కూల్ హెచ్ఎం గేటుకు తాళం వేసుకొని వెళ్లడం పట్ల స్థానిక క్రీడాకారులు మండిపడుతున్నారు. గత కొంత కాలంగా హెచ్ఎంను రెక్వెస్ట్ చేస్తున్నా గేటుకు తాళం వేయడం వేయడమేనంటూ స్కూల్ మైదానంలో మీకేం పని అంటున్నాడని ఆరోపిస్తున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి క్రీడాకారులకు ఆడుకోవడానికి వీలుగా గేట్ తాళం తీయించాలని డిమాండ్ చేస్తున్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన



నవతెలంగాణ-గూడూరు

విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మారకద్రవ్యాలపైన అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో మార్గద్రవ్యాల జోలికి వెళ్లకూడదని, ఒక లక్ష్యంతో చదివి ఉన్నత సాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.పరశురాములు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్.బాబు, అధ్యాపక ఆధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తొర్రూరు

అంగన్‌శాడీ సేవలను బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఎసీడీపీవో ఇందిరా కోరారు. సోమవారం తొర్రూరు పట్టణంలోని ఎరుకల కాలనీలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్‌లో అందించే పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్ శైలజ, బాలింతలు, గర్భిణీలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్ పోస్ట్

తుది జాబితా విడుదల

నవతెలంగాణ-మహబూబాబాద్

జాతీయ ఆరోగ్య మిషన్ పథకం క్రింద కాంట్రాక్ట్ ప్రాతిపదికన జిల్లాలోని బ్లడ్ బ్యాంకులో నందు ఖాళీగా ఉన్న ఒక ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుకు ఫైనల్ మెరిట్ జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్ www.mahabubabad.telagana.gov.inలో పొందపరచడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. డిస్టిక్ సెలక్షన్ కమిటీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనుసరించి, 1:3 నిష్పత్తిలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు సంక్షిప్త సమాచారం (ఎస్ఎంఎస్) ద్వారా తెలియపరచబడిన అభ్యర్థులు మాత్రమే తేదీ 24వ తేదీ రోజున ఉదయం 10 గంటలకు, ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కౌన్సిలింగ్‌కు రాగలరని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు.